

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 288 | మంగళవారం 14-10-2025 | పేజీలు : 12 | వెల-3



## ప్రధాని మోదీతో భేటీపై సీఎం చంద్రబాబు ట్వీట్

ఢిల్లీలో ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశం

కర్నూలు, విశాఖపట్నంలో జరిగే కార్యక్రమాలకు రావాలని విజ్ఞప్తి

నవంబర్‌లో విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు 2లో

కర్నూలులో త్వరలో నిర్వహించే 'సూపర్ జీఎస్టీ' ఈవెంట్‌కు ఆహ్వానం

25 ఏళ్ల ప్రజాసేవ పూర్తిచేసుకున్న ప్రధానికి ప్రత్యేక అభినందనలు



# కూటమి ప్రభుత్వం 2047 వరకు ఉండాలి

కూటమి ప్రభుత్వం 2047 వరకు ఉండాలి: చంద్రబాబు

అప్పుడే నంబర్ వన్ ఎకానమీగా భారత్

ఆంధ్రప్రదేశ్ దానికి ఇంజన్‌గా ఉంటుంది

అమరావతి అభివృద్ధి యాత్ర మొదలు

రాయపూడిలో సీఆర్‌డీఏ భవంతి ప్రారంభం

రాజధాని మాస్టర్ ప్లాన్‌లో తొలి భవనమిది

క్వాంటం కంప్యూటింగ్, గ్రీన్ ఎనర్జీ వ్యాలీ,ఏఐ డేటా సెంటర్‌తో మరింత ముందుకు

రాజధాని రైతుల త్యాగాలు, ఆడబిడ్డల అవమానాలు మరచిపోను

త్వరలో రైతులతో ప్రత్యేక భేటీ: సీఎం 2లో




## నేడే గూగుల్‌తో ఒప్పందం

ఏఐ సిటీగా మారనున్న వైజాగ్! - బాబు బ్రాండింగ్, లోకేశ్ కృషితో అతిపెద్ద పెట్టుబడి 2లో



## సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

విద్యార్థులకు అందే సేవలకు యాప్‌లు

వసతి గృహాల నిర్వహణకు రూ.60 కోట్లు 2లో

విద్యార్థులు, ఉద్యోగులకు బయోమెట్రిక్

ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం రేవంత్



## క్రీడలకు అధిక ప్రాధాన్యం

హోం మంత్రి వంగలపూడి అనిత - మంగళగిరిలో జాతీయ స్థాయి - పోలీస్ వెయిట్ లిఫ్టింగ్, యోగా పోటీలు ప్రారంభం



## నేడు కోస్తాలో అతిభారీ వర్షాలు

సీమలో పలుచోట్ల భారీ వర్షాలు - 15-16నాటికి పూర్తిగా నిష్క్రమించనున్న నైరుతి-ఈశాన్యరుతుపవనాల రాకకు అనుకూలంగా వాతావరణం - ఏలూరు ప్రభుత్వాసుపత్రిలోకి నీరు... నిలిచిన ఓపీ సేవలు 2లో

కోస్తాంధ్ర, దక్షిణ తమిళనాడుకు ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో వేర్వేరుగా ఉపరితల ఆవర్తనాలు ఏర్పడ్డాయి. వీటి ప్రభావంతో సముద్రం నుంచి తేమగాలులు కోస్తాంధ్రపైకి వీయడంతో ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకూ విస్తారంగా వర్షాలు కురిశాయి. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏలూరు జిల్లా లింగపాలెంలో 74.25, చింతలపూడిలో 68.75, బాపట్లలో 62.5, విజయనగరం జిల్లా పులిగుమ్మిలో 61, కృష్ణా జిల్లా




## ఎక్స్‌టెన్షనా..? ఎన్నికలా..!

- నేటితో ముగిసిన పాలకవర్గ పదవీకాలం
- హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ 2లో
- అర్బన్ బ్యాంకుపై కాంగ్రెస్ నేతల ఆశలు



## తెలంగాణ ఇస్తోంది.. మేమూ ఇస్తున్నాం

కాంట్రాక్టర్స్ ఓవర్‌హెడ్స్-ప్రాఫిట్స్‌పై ఏపీ ట్రాన్స్‌కో వివరణ



## ధాన్యం రైతులకు భరోసా

నంది

మంగళవారం 14 -10-2025

# కూటమి ప్రభుత్వం 2047 వరకు ఉండాలి

'ఒక్కసారి జరిగిన తప్పునకు రాష్ట్రం ఎంతగా నష్టపోయిందో అందరికీ తెలుసు. మళ్లీ అలాంటి తప్పులు జరగకూడదు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2047 వరకూ కూటమి ప్రభుత్వం ఉండాలన్నారు. అప్పుడే భారతదేశం ప్రపంచంలో నంబర్ వన్ ఎకానమీగా ఆవిర్భవిస్తుందని.. దానికి ఆంధ్రప్రదేశ్ ఇంజన్‌గా ఉంటుందని చెప్పారు. అందుకే పవన్ కల్యాణ్, బీజేపీలతో కలిసి ముందుకెళ్తున్నామన్నారు. రాయపూడిలో నిర్మించిన ఏపీ సీఆర్‌డీఏ కార్యాలయాన్ని సోమవారం ఉదయం 9.55 గంటలకు.. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ.. రాజధాని రైతులతో కలిసి ఆయన ప్రారంభించారు. సీఆర్‌డీఏ, అమరావతి అభివృద్ధి కార్పొరేషన్, పురపాలక శాఖకు సంబంధించిన అన్ని విభాగాలూ ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా నిర్మించిన ఈ భవనంలో వాటన్నిటినీ ఆయన పరిశీలించారు. అనంతరం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులతో మాట్లాడారు. ఐదేళ్లపాటు వారు. మహిళలు పడ్డ కష్టాలు, ఎదుర్కొన్న అవమానాలను చూశానని.. వారి ఇబ్బందులు పోగొట్టి రెట్టింపు గౌరవం కల్పించేలా తోడ్పాటునందిస్తానని భరోసా ఇచ్చారు. తన ఆలోచన ఎప్పుడూ ప్రజల కోసం, వారి భవిష్యత్ కోసమేనని స్పష్టం చేశారు. ఇంకా ఏమన్నారంటే...

**ఎక్కడా లేని నగరంగా..** ఒక్క రూపాయి కూడా ప్రజాధనం ఖర్చు చేయకుండా నిర్మించే స్వీయ ఆదాయార్జన నగరం అమరావతి. రాజధాని మాస్టర్ ప్లాన్‌లోని తొలి భవనమైన సీఆర్‌డీఏ కార్యాలయాన్ని ఈ రోజు ప్రారంభించుకున్నాం. ఇది ఆరంభం మాత్రమే! ఇక రాజధాని అభివృద్ధి యాత్ర మొదలైంది. అమరావతికి క్వాంటం కంప్యూటర్‌ను తీసుకొచ్చా. గ్రీన్ ఎనర్జీ వ్యాలీని తీసుకొస్తున్నా. ఏఐ డేటా సెంటర్ తెస్తున్నా! అప్పుడు హైటెక్ సిటీ తెస్తే.. అవహేళన చేశారు. ఇప్పుడు రాజధాని విషయంలోనూ అవహేళన చేస్తున్నారు. కానీ ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్టను తయారు చేసుకుని అమరావతిని నిర్మిస్తున్నాం. ప్రజా రాజధాని అమరావతిని ప్రపంచంలో ఎక్కడా లేని నగరంగా తీర్చిదిద్దుతా! అది భవిష్యత్ నగరం! ఇందుకు కారణమైన రైతులు, ఆడబిడ్డలను ఎప్పటికీ మర్చిపోను. అందుకే ఆ వేంకటేశ్వరస్వామిని ప్రతి రోజూ దేవతల రాజధాని లాంటి రాజధానిని, రాష్ట్రాన్ని నిర్మించే అవకాశాన్ని ఇవ్వాలని వేడుకుంటున్నా. అమరావతికి స్థల బలం బలంగా ఉంది. అందుకే గత ప్రభుత్వం ఐదేళ్లపాటు వేధించినా దీటుగా నిలబడింది. రాజధాని కోసం మహిళా రైతులు రోడ్డెక్కి పోరాడారు. అనేక ఉద్యమాలు చేశారు. వారు పడ్డ అవమానాలు, పడ్డ బాధలు నేను ఎప్పటికీ మరిచిపోలేను. అందుకే రైతుల ఉద్యమానికి మద్దతుగా నేను కూడా జోలె పట్టాను. ఉద్యమానికి అండగా నిలిచాను. కష్టాలు మరచిపోవద్దు. రైతులు చేసిన త్యాగాల ఫలితాలను రైతులే అనుభవించాలి. నేను దానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను. రైతులకు రెట్టింపు గౌరవం దక్కేలా.. రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తా. అమరావతి పునాదులు చాలా బలంగా ఉన్నాయి. విశాఖ కూడా అద్భుతంగా అభివృద్ధి అవుతోంది. స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇక్కడికే వస్తోంది.

**భూములు అమ్ముకోవద్దు..** రాజధాని ప్రాంత ప్రజలు భూములు అమ్ముకోవద్దు. గతంలో నేను సైబరాబద్‌లో వాళ్లకూ అదే చెప్పా. హైదరాబాద్‌లో 9 మునిసిపాలిటీలు కలిపి ఒక వడ్డాణంలా ఔటర్ రింగ్ రోడ్ వచ్చింది. అప్పుడు రాయదుర్గంలో ఎకరా లక్ష ఉండే భూమి ఇప్పుడు ఎకరా 170 కోట్లు పలుకుతోంది. అదీ అభివృద్ధి ఫలమంటే.. అందుకే ఇక్కడ కూడా భూములు అమ్ముకోవద్దు. ఇంత మంచి ప్రాంతం ఎక్కడా ఉండదు. ఒక పక్క 30, 40 లక్షలు ఎకరాలు సాగు చేసే కృష్ణానది. ఇక్కడేమో బంగారం పండే భూములు.. పచ్చదనం అద్భుతంగా వస్తుంది. అంటే బ్లూ, గ్రీన్ సిటీగా ఉంటుంది. హైదరాబాద్‌లో రోడ్ కింద పైప్ లైన్ వేస్తారు. అది పగిలితే రోడ్‌పై నీరు ఉంటుంది. అందుకే ఇక్కడ అన్నిటికి ప్రత్యేక డక్టులు ఏర్పాటు చేశాం. ఫ్యూచర్ సిటీ అమరావతి. రాజధాని నుంచి 7 రోడ్లు నేరుగా ఇతర రాష్ట్రాలకు వెళ్తాయి. కాబట్టి రైతులెవరూ భూములు అమ్ముకోవద్దు.

**దారి చూపిన రైతులు..**

సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురుచూస్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు. రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చాం. సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదే. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు. మనమే తెచ్చాం. సక్సెస్ చేశాం. అమరావతి పనులు పునఃప్రారంభమయ్యాక మొదటిగా సీఆర్‌డీఏ బిల్డింగ్ ప్రారంభమైంది. నాకు సంతోషంగా ఉంది. ఇది ఆరంభం మాత్రమే! త్వరలో భూములిచ్చిన రైతులతో ప్రత్యేకంగా సమావేశమవుతా. అందరం కలిసి రాజధానిని అభివృద్ధి చేసుకుందాం.

# నేడే గూగుల్‌తో ఒప్పందం

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మలుపుతిప్పే అతిపెద్ద ప్రాజెక్టుకు మంగళవారం ఢిల్లీలో అవగాహన ఒప్పందం కుదరనుంది. విశాఖపట్నంలో రూ.88,628 కోట్ల (పది బిలియన్ డాలర్ల)తో గూగుల్ 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌తో ఎంఓయూ కుదరనుంది. దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు కేంద్రం ఏర్పాటుకు "గూగుల్ ఏఐ హబ్" పేరుతో రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో శ్రీకారం చుట్టనుంది. ఢిల్లీలోని తాజ్‌మాన్‌సింగ్ హోటల్‌లో ఉదయం 10గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు, గూగుల్ ఉన్నతస్థాయి బృందం ఎంఓయూపై సంతకాలు చేయనున్నారు. ఇది దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ)గా రికార్డు సృష్టించబోతోంది. రాష్ట్రచరిత్రలో మైలురాయిగా నిలువబోతోంది. ఏపీని ఏఐ ఆధారిత ఆవిష్కరణలు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. మంత్రి లోకేశ్ గతేడాది అక్టోబరు 31వ తేదీన అమెరికా పర్యటన సందర్భంగా శాన్ ఫ్రాన్సిస్కోలో గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌తో జరిపిన చర్చల్లో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. ఆ తర్వాత గూగుల్ ప్రతినిధులతో పలుదఫాలుగా జరిగిన చర్చలు కార్యరూపం దాల్చాయి. దీని ద్వారా దేశంలో కృత్రిమ మేధస్సు ఆధారిత అభివృద్ధిలో ఏపీ కీలక నాయకత్వం వహించబోతోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా గూగుల్ రాబోయే అయిదేళ్లలో (2026–2030 మధ్య) సుమారు రూ.88,628 కోట్ల(10 బిలియన్ డాలర్ల) పెట్టుబడి పెట్టనుంది. ఇది ఆసియాలోనే గూగుల్ చేపట్టే అతి పెద్ద ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలవనుంది. ఈ పెట్టుబడి ద్వారా వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువత కోసం ఏఐ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తారు. ఈ ఏఐ హబ్ ద్వారా విశాఖకు మరిన్ని గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించే అవకాశముంది.

తద్వారా టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాల్లో విశాఖ ప్రధాన కేంద్రంగా మారుతుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనతోపాటు వ్యాపార అనుకూల విధానాల అమలు ద్వారా ఏపీని జాతీయ స్థాయి ఏఐ ఎక్సలెన్స్ సెంటర్‌గా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టు ద్వారా విశాఖపట్నాన్ని ఏఐ సిటీగా మార్చబోతోంది. ఇక్కడ ఏర్పాటుచ్చేస డేటా సెంటర్ ద్వారా గూగుల్ భారత్‌లో ఏఐ ఆధారిత ట్రాన్స్‌ఫర్మేషన్‌ను వేగవంతం చేయనుంది. ఏఐ మౌలిక సదుపాయాలు, భారీ ఇంధన వనరులు, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లను ఒకేచోట సమన్వయపరచి.. విశాఖను భారతదేశ ఏఐ ట్రాన్స్‌ఫర్మేషన్ కేంద్రంగా గూగుల్ నిలబెడుతుంది. గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్‌తో సముద్ర గర్భ, భూభాగపు కేబుల్ కనెక్టివిటీ ద్వారా అనుసంధానించి, క్లీన్ ఎనర్జీతో పనిచ్చేస విధంగా ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అంచనా ప్రకారం.. ఈ ప్రాజెక్ట్ 2028–2032 కాలంలో సగటున సంవత్సరానికి రూ.10,518 కోట్ల జీఎస్‌డీపీ వాటాతోపాటు సుమారు 1,88,220 ఉద్యోగాలను సృష్టిస్తుంది. గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా సంవత్సరానికి రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుంది. మొత్తం ఐదేళ్లలో సుమారు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోనుందని అంచనా. ఈ ప్రాజెక్టును వేగవంతంగా ప్రారంభించడానికి వీలుగా సింగిల్ విండో క్లియరెన్స్, ఆధునిక మౌలిక సదుపాయాలు, రెన్యువబుల్ ఎనర్జీ, ప్లగ్–అండ్–ప్లే వసతులను ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు, ఐటీ శాఖలు సమన్వయంతో అందించేవిధంగా ఏర్పాట్లు చేశారు.

# ఎక్స్‌టెన్షనా... ఎన్నికలా....!

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికలపై సస్పెన్స్ కొనసాగుతోంది. 2017 ఏప్రిల్‌లో పాలకవర్గ పదవీకాలం ముగిసింది. ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గ ఎన్నికలు నిర్వహించకుండా గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్‌చార్జి పాలకవర్గాన్ని నియమించింది. ప్రస్తుత 13 మందితో కూడిన ఇన్‌చార్జి పాలకవర్గ పదవీకాలం మంగళవారంతో ముగిసింది. అర్బన్ బ్యాంకు ఎన్నికలు, సభ్యత్వాలపై హైకోర్టులో వేసిన కేసులపై విచారణ జరిపిన న్యాయస్థానం మంగళవారం తీర్పు ఇచ్చే అవకాశముందని చెబుతున్నారు. బ్యాంకు సభ్యులు, ఖాతాదారుల్లో తీర్పు కోసం ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. పాలకవర్గ ఎన్నికలను నిర్వహించేందుకు సహకార చట్టం ప్రకారం ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**9,300 మంది సభ్యులకు ఓటు హక్కు** కరీంనగర్ ప్రధాన కేంద్రంగా ఉన్న అర్బన్ బ్యాంకుకు జగిత్యాల, గంగాధరలో శాఖలు ఉన్నాయి. ఈ బ్యాంకులో 9,300 మంది సభ్యులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఓటరు జాబితాతోపాటు ఇతర ఏర్పాట్ల ప్రతిపాదనలను ఇప్పటికే సహకార శాఖకు అధికారులు పంపించారు. బ్యాంకు సభ్యుడు ఒకరు ప్రస్తుతం ఉన్న ఇన్‌చార్జి పాలకవర్గాన్ని రద్దు చేసి, అధికారులతో ఇంచార్జి కమిటీ వేసి పాలకవర్గ ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టులో కేసు వేశారు. దీనిపై హైకోర్టు విచారణ జరిపి 10 వారాల్లో ఎన్నికలు నిర్వహించాలని రెండు నెలల క్రితం కోర్టు అధికారులను ఆదేశించింది. దీంతో అధికారులు ఓటరు జాబితాతోపాటు ఎన్నికల ప్రపోజల్స్‌ను సహకారశాఖకు, కోర్టుకు సమర్పించారు.

**పలు కేసులు.. వివాదాలు** 2007–17 వరకు అధికారంలో ఉన్న పాలకవర్గ సభ్యులు నిబంధనలకు విరుద్ధంగా సభ్యత్వాలు ఇవ్వడమే కాకుండా ఓటరు జాబితాదిద్దడం వంటి అవకతకవకలకు పాల్పడ్డాడని డీసీవోకు ఫిర్యాదు చేశారు. వారిపై చర్య తీసుకోవడంతోపాటు వారి సభ్యత్వాలను రద్దు చేయాలని కోరారు. విచారణ జరిపిన అధికారులు గత పాలకవర్గంపై చర్యతీసుకోవాలంటూ ప్రస్తుత ఇన్‌చార్జి కమిటీకి సూచించారు. డీసీవో ఇచ్చిన ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం లేదంటూ ఒకరు కోర్టును ఆశ్రయించడంతో కోర్టు నాలుగు వారాల్లో గత పాలకవర్గంపై చర్య తీసుకోవాలని ఆదేశించింది. గత ఆగస్టు 27న బ్యాంకు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించింది. ఆ రోజు సభకు కోరం సభ్యులు హాజరుకాక పోవడంతో వారంరోజులు వాయిదా వేశారు. తిరిగి సెప్టెంబరు 3న సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశంలో కోర్టు ఆదేశాల మేరకు గత పాలకవర్గంలోని 15 మంది సభ్యత్వాలను రద్దు చేస్తూ తీర్మానించారు. కోరంకు సరిపడా సభ్యులు రాక పోవడంతో సభ జరుగలేదని, వారి సభ్యత్వాల రద్దు ఎలా చేస్తారంటూ డీసీవో ఆ తీర్మానంపై చర్యలు తీసుకోకుండా పెండింగ్‌లో పెట్టారు. బ్యాంకు బైలా ప్రకారం వాయిదా వేసిన సమావేశాన్ని వారంరోజుల్లో తిరిగి నిర్వహిస్తే కోరం లేకున్నా నిర్ణయం తీసుకునే అధికారముందని, ఈ సమావేశంలో గత పాలకవర్గ సభ్యులు కూడా పాల్గొని ప్రసంగించారని, సభ జరుగలేదనడం సరికాదంటూ పాలకవర్గం తప్పుబట్టింది. పర్సన్ ఇన్‌చార్జి చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి డీసీవో నిర్ణయాన్ని తప్పుపడుతూ సర్వసభ్య సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుత పాలకవర్గానికి చెదిన 15 మంది సభ్యులు తమ పేర్లను ఓటరు లిస్టులోనుంచి తొలగించ,డం అక్రమమంటూ కోర్టులో మరొక కేసు వేశారు. ఇలా నాలుగు కేసులతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. ఈ కేసులన్నింటిపై విచారణ జరిపిన కోర్టు మంగళవారం తీర్పు ఇచ్చే అవకాశముందని, కోర్టు తీర్పు ఇస్తే ఎన్నికలు నిర్వహిస్తామని అధికారులు చెబుతున్నారు. ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గ ఎన్నికలు నిర్వహించక పోవడంబ్యాంకుపై ప్రభావం పడుతోందని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని అటు సభ్యులు కోరుతున్నారు. ఎన్నికలు నిర్వహించడం, ప్రస్తుత పాలకవర్గ పదవీకాలం పొడగించడం లేదా కొత్త కమిటీని నియమించడం మంత్రి పొన్నం ప్రభాకర్, ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుపై ఆధారపడి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ధాన్యం రైతులకు భరోసా

'రైతులకు సహాయం, భరోసా, నమ్మకం కలిగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ధాన్యం కొనుగోలు చేసిన కేవలం 5 నుంచి ఆరు గంటల్లోనే వారి ఖాతాల్లో సొమ్ము జమ చేస్తామ'ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోమవారం శ్రీకాకుళంలో ఉత్తరాంధ్రలో ఆరుజిల్లాలకు సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లాపరిషత్ కార్యాలయంలో రైస్ మిల్లర్లు, వివిధ రైతు సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. 'ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు.. శాఖలో సాంకేతికతతో కూడిన సంస్కరణలను చేపడుతున్నామని తెలిపారు. రైస్ మిల్లర్ల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు.

**తూకంలో మోసం.. అలసత్వంపై హెచ్చరిక** 'ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు పునరావృతం అయితే ఉపేక్షించేది లేద'ని రైస్‌మిల్లర్లను, అధికారులను మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. రైతుల వద్ద 80కిలోల తూకం ఉన్నచోట 75 కేజీలుగా నమోదు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని.. వారికి అన్యాయం చేయొద్దని స్పష్టం చేశారు. తేమ శాతం పరీక్షల్లో ఏకరూపత కోసం రైతుసేవా కేంద్రాలు, రైస్‌మిల్లుల వద్ద ఒకే కంపెనీకి చెందిన యంత్రాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. **యాభై లక్షల టన్నుల కొనుగోళ్లతో..** విలేకరులతో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. 'ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి చరిత్ర సృష్టించబోతున్నాం. ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాలలో గతంలో 11.45 లక్షల టన్నులు కొనుగోలు చేయగా.. ఈ సారి లక్ష్యాన్ని 13 లక్షల టన్నులకు పెంచాం. గతంలో కొనుగోళ్లు మిల్లుకే పరిమితమయ్యాయి. కానీ మా ప్రభుత్వం రైతులకు నమ్మకమున్నచోట ధాన్యం విక్రయించే వెసులుబాటును తీసుకువచ్చింది. నూరుశాతం రాయితీపై టార్పాలిన్‌లను అందజేస్తాం. ఉత్తరాంధ్రలో వారం రోజుల్లోపు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం. రైస్ మిల్లర్ల కోసం ఈ ఏడాది 1:2 నిష్పత్తిలో బ్యాంకు గ్యారెంటీలను తీసుకుంటామ'ని చెప్పారు. 'అకాల వర్షాలతో రైతులు తక్కువ ధరకే ధాన్యం అమ్మాల్సిన పరిస్థితి లేకుండా కనీస మద్దతు ధర కల్పిస్తాం. రాష్ట్రంలో 41వేల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, 400కు పైగా వసతిగృహాలలో మంచి బియ్యంతో నాణ్యమైన భోజనాన్ని అందించడం కూటమి ప్రభుత్వానికి మరింత ప్రతిష్టను, సంతృప్తిని ఇస్తోంది.

## ప్రధాని మోదీతో భేటీపై సీఎం చంద్రబాబు ట్వీట్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరగనున్న రెండు కీలక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆయన ప్రధానిని స్వయంగా ఆహ్వానించారు. ఈ భేటీ అనంతరం, తన పర్యటన వివరాలను చంద్రబాబు ట్వీట్ చేసి వెల్లడించారు. నవంబర్ 14, 15 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక సీఐఐ భాగస్వామ్య సదస్సు–2025కు అధ్యక్షత వహించాలని ప్రధాని మోదీని కోరినట్లు చంద్రబాబు తెలిపారు. దీంతో పాటు, త్వరలోనే కర్నూలులో 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించనున్న కార్యక్రమానికి కూడా రావాలని ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా తీసుకొచ్చిన నూతన తరం జీఎస్టీ సంస్కరణలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను వేడుకగా జరిపేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. అంతకుముందు, ప్రభుత్వ అధినేతగా 25 సంవత్సరాల ప్రజాసేవను పూర్తి చేసుకున్న అరుదైన మైలురాయిని చేరుకున్నందుకు ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున చంద్రబాబు అభినందనలు తెలిపారు. ప్రజలే కేంద్రంగా చేపట్టిన జీఎస్టీ సంస్కరణల విషయంలో ప్రధాని నాయకత్వాన్ని అభినందించినట్లు ఆయన చెప్పారు.

## సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

సంక్షేమ శాఖల వసతి గృహాల్లో అత్యవసర పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.60 కోట్లు కేటాయించింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వసతి గృహాల్లో డైట్ చార్జీలు, తాత్కాలిక సిబ్బంది జీతాల విడుదల, మోటార్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనులకు వినియోగించుకునేందుకు గాను ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) నుంచి ఈ నిధులు సమకూర్చింది. హాస్టళ్లకు కేటాయించిన ఈ నిధులకు సంబంధించిన చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఆయా శాఖల సీనియర్ అధికారులకు అందజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, విద్యా సంస్థలపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ముఖ గుర్తింపున (ఫేషియల్ రికగ్నిషన్)కు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పూర్తి స్థాయి సమాచారంతోపాటు జవాబుదారీతనం ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను తెలుసుకునేందుకు యాప్‌ను ఉపయోగించాలని సూచించారు. సరైన పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**హాస్టళ్ల నిర్వహణ సమాచారం డాష్‌బోర్డులో..** హాస్టల్ విద్యార్థులకు అందించే యూనిఫాంలు, పుస్తకాలు సకాలంలో సక్రమంగా అందేలా సీనియర్ అధికారులు చూసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. హాస్టళ్లలోని సౌకర్యాలు, వాటి నిర్వహణపై పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు డాష్‌బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆస్పత్రులను హాస్టళ్లతో అనుసంధానించాలని చెప్పారు. హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, అత్యవసర సమయాల్లో వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తరచూ హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లకు స్కాలర్‌షిపలు, సిబ్బంది జీతాలు, డైట్ చార్జీలు, నిర్మాణ, ఇతర ఖర్చులు, బకాయిల చెల్లింపు, హాస్టళ్ల నిర్వహణకయ్యే నెలవారీ ఖర్చులు, బకాయిల చెల్లింపునకు అవసరమైన మొత్తానికి సంబంధించిన ప్రణాళికను సమర్పించాలని సీఎస్ రామకృష్ణారావు, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్‌లకు సీఎం సూచించారు. హాస్టళ్ల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి నిధులను సమీకరించాలని, వాటికి అవసరమైన రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. 24 గంటలూ ఆన్‌లైన్‌లో వైద్యులు అందుబాటులో ఉండేలా హాట్‌లైన్ ఏర్పాటు చేయాలన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవడానికి ఎడ్‌టెక్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే సేవలను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని, ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని చెప్పారు. వీటన్నింటికీ అవసరమైన యాప్‌లను రూపొందించాలన్నారు. సమీక్షకు ముందు సవ్యసాచి ఘోష్ హాస్టళ్లలోని పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు.

## క్రీడలకు అధిక ప్రాధాన్యం

కూటమి ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆలిండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, యోగా పోటీలను మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్‌లో సోమవారం ఉదయం ఆమె ప్రారంభించారు. తొలుత పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శాంతి కపోతాలు, బెలూన్లను ఎగురవేసి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ పోలీసు సిబ్బందిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని వెల్లడించారు. డీజీపీ హరీషకుమార్ గుప్తా, డీఐజీ కేకేఎన్ అంబురాజన్, స్పోర్ట్స్ ఐజీ కేవీ మోహనరావు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నేడు కోస్తాలో అతిభారీ వర్షాలు

ఉయ్యూరులో 60.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం ఎనిమిది గంటల వరకు ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, గుంటూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ, అనకాపల్లి నుంచి నెల్లూరు జిల్లా వరకూ, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు కోస్తా, రాయలసీమల్లో ఎక్కువచోట్ల వర్షాలు, అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కాగా సోమవారం దేశంలో అనేక ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాలు నిష్క్రమించాయి. ఈశాన్య రుతుపవనాల ఆగమనానికి అనుకూలంగా దక్షిణాదిలో గాలుల దిశ మారింది. ఈనెల 15 లేదా 16వ తేదీన దేశం నుంచి నైరుతి రుతుపవనాలు పూర్తిగా వైదొలుగుతాయని, అదే సమయంలో ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించనున్నాయని ఇస్రో వాతావరణ నిపుణుడు తెలిపారు.

**ఏలూరు జిల్లాలో కుంభవృష్టి** సోమవారం తెల్లవారుజాము నుంచి కుంభవృష్టిగా వర్షాలు కురిశాయి. ఏలూరు నగరంలో రహదారులన్నీ జలమయం అయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఓపీ విభాగంలోకి నీరు చేరడంతో సేవ లు నిలిచిపోయాయి. ఆస్పత్రి ఎదుట డ్రెయిన్ ఫుట్‌పాత్‌పై సిమ్మెంట్ దిమ్మలు లేకపోవడంతో డ్రెయిన్‌లో పడి ఇద్దరు గాయపడ్డారు. జిల్లాలో అత్యధికంగా కొయ్యలగూడెం మండలంలో సోమవారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు 91.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. కన్నాపురం వద్ద తూర్పు, పడమటి కాలువలు ఉధృతంగా ప్రవహించాయి. జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు.

**భారీ వర్షం... వరిసాగుకు గండం** పశ్చిమ గోదావరి జిల్లాలో భారీ వర్షం కురిసింది. ఉండి, పాలకొల్లు, ఆకివీడు, భీమవరం పలు ప్రాంతాల్లో వర్షం కురవడంతో రహదారులు జలమయమయ్యాయి. వరిసాగు ఈనిక దశలో ఉన్నందున వర్షం గండంగా మారింది. ఈదురుగాలులు లేనందున ఎక్కడా నష్టం వాటిల్లలేదు. వర్షపు నీరు చేలల్లోకి భారీగా చేరింది. జిల్లాలో 2 లక్షల ఎకరాల సాగు ఈనిక, పొట్ట వివిధ దశల్లో ఉంది. ఈ సమయంలో వర్షాలు నష్టం చేస్తాయని రైతులు ఆందోళనలో ఉన్నారు.

## తెలంగాణ ఇస్తోంది.. మేమూ ఇస్తున్నాం

తెలంగాణ ట్రాన్స్‌కో కూడా కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్స్ ఓవర్‌హెడ్స్–ప్రాఫిట్స్ (సీవోపీ) కింద టెండరు మొత్తానికి అదనంగా 14 శాతం చెల్లిస్తోందని, దానిని అనుసరించే తాము కూడా అమలు చేస్తున్నామని ఏపీ ట్రాన్స్‌కో అధికారులు వివరణ ఇచ్చారు. 'ఆ నిర్ణయం ఖరీదు రూ.300 కోట్లు' శీర్షికన ఆదివారం (12న) 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై వారు స్పందించారు. అయితే తెలంగాణ ట్రాన్స్‌కో ఎస్‌ఎసఆర్ (స్టాండర్డ్ షెడ్యూల్ రేట్స్) ధరలనే ఇక్కడా అమలు చేస్తున్నారా అంటే సమాధానం లేదు. అక్కడి కన్నా ఇక్కడి ఎస్‌ఎసఆర్ ధరలు 20 శాతం అధికంగా ఉన్నాయి. 2020 నుంచి 2024 వరకు కొవిడ్ మహమ్మారి కారణంగా భారీ ప్రాజెక్టులేవీ చేపట్టలేదని.. అందుకే సీవోపీని పునరుద్ధరించడంపై దృష్టి సారించలేదని అధికారులు పేర్కొన్నారు. అయితే ఆ నాలుగేళ్లలో ఏటా ట్రాన్స్‌కో రూ.2 వేల కోట్లకు తగ్గకుండా భారీ టెండర్లు పిలిచింది. అయినా 2021లోనే ముగిసిపోయిన కొవిడ్‌ను 2024 వరకు సాకుగా చూపడం.. తప్పును కప్పిపుచ్చుకునేందుకేనన్నది స్పష్టమవుతోంది. ట్రాన్స్‌కో పిలిచే టెండర్లకు కాంట్రాక్టర్ల నుంచి స్పందన లేకపోవడం వల్లే సీవోపీ ఇస్తున్నామని చెప్పడం కూడా హాస్యాస్పదం. 2019–2024 వరకు అధికశాతం టెండర్లు తక్కువకు పడగా.. 2024 నుంచి పిలిచిన టెండర్లలో ఎక్కువ ఎక్సెస్‌కు పడడం గమనార్హం. కొన్ని టెండర్లు ఏకంగా 11 శాతం ఎక్కువకు పడిన దాఖలాలూ ఉన్నాయి.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను చారిత్రక విజయంగా మారుద్దాం మంత్రి ఫరూక్ పిలుపు





నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 13. (నంది పత్రిక ):నంద్యాల : తెలుగుదేశం పార్టీ (టీడీపీ), జనసేన పార్టీ (జెఎస్.పి) , భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ల కూటమి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ టౌన్ హాల్‌లో భారీ సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరుకానున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయడంపై చర్చించడానికి మరియు కార్యాచరణ రూపొందించడానికి ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే ఈ భారీ బహిరంగ సభను మనం ప్రతిష్టాత్మకంగా తీసుకొని, విజయవంతం చేయాలని . ఇది కేవలం ఒక సభ కాదు, రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే వేదిక అని పిలుపునిచ్చారు. ఈ భారీ బహిరంగ సభ ఈనెల 16వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు కర్నూల్ సమీపంలోని నన్నూరు దగ్గర ఉన్న రాగ మయూరి వెంచర్‌లో జరుగుతుందని తెలిపారు. నంద్యాల ప్రాంతం రాష్ట్ర రాజకీయాల్లో ఒక కీలక మలుపునకు సాక్షిగా నిలవనుందని ఆయన అన్నారు. నంద్యాల నియోజకవర్గం నుంచి దాదాపు 30 వేల మంది ప్రజలు ఈ చారిత్రక సభకు హాజరు కావాలని కూటమి పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని తెలియజేశారు. “ప్రతి డివిజన్, ప్రతి గ్రామం నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేలా కూటమి శ్రేణులు కృషి చేయాలన్నారు . ఈ సభ విజయవంతం కావడంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకం” అని ఆయన దిశానిర్దేశం చేశారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ ఈ సభ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుకు, ముఖ్యంగా రానున్న ఐదేళ్ల ప్రగతికి సంబంధించి కీలకమైన మరియు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చే అవకాశం ఉందని మంత్రి ఫరూక్ అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి ప్రసంగం రాష్ట్ర అభివృద్ధి దిశగా మనకు కొత్త స్ఫూర్తిని, దిశను అందిస్తుందని. కావున, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ చారిత్రక సభకు హాజరై, ప్రధాని ప్రసంగాన్ని శ్రద్ధగా వినాలని విజ్ఞప్తి చేస్తున్నాను” అని ఆయన కోరారు. కర్నూలులో జరగబోయే ఈ సభను కూటమి పక్షాలు ఒక శక్తి ప్రదర్శనగా మార్చడానికి, తద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి సంసిద్ధమవుతున్నాయని ఆయన తెలిపారు . అనంతరం మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో అక్కడ విచ్చేసినటువంటి కూటమి నాయకులకు ప్రజలకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, శాప్ చైర్మన్ రవి నాయుడు, నంద్యాల నియోజకవర్గ పరిశీలకులు ఆలం నర్సం నాయుడు,నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, జనసేన నంద్యాల నియోజకవర్గ సమన్వయకర్త పిడతల సుధాకర్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, ఏవిఆర్ ప్రసాద్, తులసి రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, శ్రీశైలం దేవస్థానం ట్రస్ బోర్డు మెంబర్ మేడ మురళీధర్, బిజెపి సీనియర్ నాయకులు ఇంటి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ శేషన్న మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అధికారులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్తీ మద్యాన్ని అరికట్టాలని కదం తొక్కిన మహిళలు...







## నంద్యాల జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేత

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 13 . (నంది పత్రిక ):రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కల్తీ మద్యం వల్ల అమాయక ప్రజలు ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయని, కూటమి ప్రభుత్వం కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు వైఎస్ఆర్సిపి మహిళ నేతలు, వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా సంఘాల మహిళలు ప్రజాప్రతినిధులు, పట్టణంలోని మహిళలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి వినతిపత్రం అందజేశారు. నకిలీ మద్యాన్ని అరికట్టాలని మహిళల పుస్తెలతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆడుకుంటున్నాడని, మహిళల చిన్నారుల వృద్ధుల మానప్రాణాలను కాపాడాలని, రక్షణ కల్పించాలని నంద్యాల మహిళలు వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వైసిపి మహిళలు నాయకులు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తూ మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని ఆరోపించారు. ఎక్కడైనా మంచినీరైన దొరకకపోవచ్చు కానీ ఈ కూటమి ప్రభుత్వంలో మద్యం మాత్రం అడుగడుగునా ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగానే లభ్యమవుతుందని విమర్శించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం తాగి అనేకమంది అమాయక ప్రజలు ప్రాణాలను కోల్పోయారని, కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వీటన్నిటిని చూస్తూ ఎక్సైజ్ శాఖ మంత్రి చోద్యం చూస్తూ ఉండటం సరికాదని, కల్తీ మద్యం నియంత్రించలేని మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బడి లేదు గుడి లేదు ఎక్కడైనా మద్యం దొరుకుతుందని, అడుగడుగునా బెల్టు షాపులను ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. మద్యం సేవించిన వారు మహిళలను వేధింపులకు గురి చేస్తూ హత్యలు, అత్యాచారాలు, దాడులు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇటువంటి నకిలీ మద్యాన్ని నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. మద్యం తాగిన వ్యక్తులు విచక్షణ కోల్పోయి తల్లి , చెల్లి కానరాక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని వాపోయారు. ముఖ్యంగా చిన్నారులపై అత్యాచారాలకు ఒడిగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ మద్యం రాష్ట్రంలో ఏరులై పారుతున్నదని, కూటమి ప్రభుత్వం మద్యాన్ని నియంత్రించలేని పరిస్థితికి వచ్చిందని, పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. కల్తీ మద్యాన్ని నియంత్రించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మున్సిపల్ చైర్ పర్సన్ మాభున్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ రామలింగారెడ్డి, స్టేట్ జనరల్ సెక్రెటరీ వైఎస్ఆర్సిపి మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ శశికళ రెడ్డి, మాజీ దృశ్యకలాల డైరెక్టర్ సునీత అమృతరాజ్, జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృత రాజ్, జిల్లా జనరల్ సెక్రెటరీ దేవనగర్ భాష,నంద్యాల జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టివి రమణ, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, అసెంబ్లీ లీగల్ గ్రీవెన్స్ అధ్యక్షుడు వివేకానంద రెడ్డి, ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రుడు, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు కారు రవికుమార్, క్రిస్టియన్ మైనారిటీ అసెంబ్లీ అధ్యక్షుడు మనోజ్ , వైసిపి అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు శ్రీనివాసులు, అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలు హుస్సేనమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హైమావతి, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్, నంద్యాల మండలం వైసీపీ అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి, కౌన్సిలర్స్ కృష్ణమోహన్ మేష చంద్రశేఖర్, చంద్రశేఖర్ రెడ్డి ,సుబ్బలక్ష్మి, శాదిక్ భాష, సర్పంచులు కోటిరెడ్డి, రామసుబ్బయ్య రఘురామిరెడ్డి, ఐజయ్య, సుబ్బయ్య, మాజీ కౌన్సిలర్స్ మునయ్య కన్నమ్మ జాకీర్ హుస్సేన్, లక్ష్మీనారాయణ, పూన్న శేషయ్య, వైసీపీ నాయకులు, గన్ని కరీం, కిరణ్ కుమార్ సాయిరాం రెడ్డి ,రహంతుల్లా పార్థుడు, ఎద్దు రవి, జలీల్, కాల్వ నాగరాజు, చాణిక్య రాజు, మూలసగరం భాస్కర్ రెడ్డి, మధు గౌడ్, శంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# కల్తీ మద్యంతో ప్రాణాలు తీస్తున్న కూటమి

### వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

కర్నూలు నంది పత్రిక.... వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నకిలీ మద్యం పై కర్నూలు ఎక్సైజ్ సూపరిండెంట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.కల్తీ మద్యంకి వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మహిళలతో,నాయకులతో కలిసి మద్యం బాటిళ్లతో ధర్నా చేశారు అనంతరం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలుతున్న ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచెత్తారు. ఎక్కడిక్కడ నకిలీ ఫ్యాక్టరీలు పెట్టి, కల్తీ మందు తయారుచేసి, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, వారికి అమ్మి అడ్డంగా కోట్ల రూపాయల సంపాదించుకున్న ఒక దారుణమైన మాఫియా కథ ఇటీవలే బటయపడింది.చిత్తూరు జిల్లా ఎక్కడో సరిహద్దు నియోజకవర్గం తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకల చెరులో బయటపడ్డ టీడీపీ వాళ్ల కల్తీ ఫ్యాక్టరీ లింకులు.. తర్వాత బెజవాడలోనూ బయటపడ్డాయి. జరిగిన ఘటలను అన్నింటినీ ఒక చోట పేర్చి చూస్తే... ఈ మాఫియా ఎంత విస్తారంగా ఉందో మనకు తెలుస్తుంది.కల్తీ మద్యాన్ని ఎలా తయారు చేస్తున్నారు, దానికి ముడిసరుకును ఎలా తెచ్చుకుంటున్నారు, అసలు బాటిళ్ల తరహాలోనే ఈ కల్తీ మద్యం బాటిళ్లను ఎలా తయారు చేస్తున్నారు, వాటి లేబుళ్లను ఎలా తయారు చేస్తున్నారు, అసలు బాటిళ్లలా ఫెర్ఫెక్ట్ సీళ్లు ఎలా వేస్తున్నారో రాష్ట్రం మొత్తం, దేశం మొత్త చూసింది.కాకలుతీరిన మాఫియా ముఠాలు మాత్రమే ఇలాంటి దందాను చేయగలవు. ఇలాంటి వ్యవహారాల్లో ఆరితేని తెగులుగుదేశం పార్టీ మనుషులు అత్యంత పగడ్బందీగా దీన్ని నడుపుతున్నారు. వాళ్లు చేసిన మద్యం అక్రమాలకు సంబంధించి ప్రతి ఆధారం కూడా ఫొటోలు సాక్షిగా, వీడియోల సాక్షిగా బయటపడింది. వీళ్లు నకిలీ మద్యాన్ని తయారు చేయడం, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న లిక్కర్ షాపులకు సప్లై చేయడం, వాళ్లు అక్కడ అమ్మడం, టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న బెల్టుషాపులకు సప్లై చేయడం ఇదంతా ఒకదందాలాకొన సాగుతోంది.అందుకనే చంద్రబాబు అధికారంలోకి రాగానే ప్రభుత్వం మద్యం దుకాణాల మీద బురదజల్లి, వాటిని లేపేశాడు. మొత్తం లిక్కర్ వ్యాపారాన్ని తన మనుషుల చేతిలో పెట్టి, అటు ఆ దందా, ఇటు ఈ కల్తీ లిక్కర్ దందా.. రెండూ చేస్తున్నాడు.ఆధారాలతో అడ్డంగా దొరికిపోయిన తర్వాత చంద్రబాబు ఇప్పుడు డైవర్షన్ గేమ్స్ ఆడుతున్నాడు. అసలు జయచంద్రారెడ్డి తెలుగుదేశం మనిషే కాదు, ఈ నిందితులెవ్వరూ తెలుగుదేశం వాళ్లు కారు, వీళ్లంతా వైయస్సార్సీపీ కోవర్టులు అని ప్రచారం చేస్తున్నాడు. అంటే అడ్డంగా దొరికిపోయిన వాడ్ని వైయస్సార్సీపీ కోవర్టు అంటాడు, దొరక్కపోతే వాడు చల్లగా ఈ కల్తీ మందు దందా చేస్తూ, దొరకలాగ నడుపుకుంటూ పోతాడు.ఏలూరు జిల్లాకు చెందిన ఒక టీడీపీ నాయకుడు, డజన్లకొద్దీ కేసులున్న నాయకుడు, ఎవర్నిపడితే వారిని తిట్టి, కొట్టే నాయకుడు ఇప్పుడు దారుణంగా కల్తీ మద్యం దందా నడుపుతున్నాడు. మరి అతను ఉన్నది ఆంధ్రాలోనే కదా? ఆఫ్రికాతో సంబంధాలు లేకుండానే అతడు ఎలా నడపగులుగుతున్నాడు.ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే... నకిలీ మద్యాన్ని నియంత్రించాలన్న ఉద్దేశం ఉంటే, ములకలచెరువులో, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం ఫ్యాక్టరీలుబయటపడినప్పుడే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి లిక్కర్ షాపులో సోదాలు చేసేది, బెల్టుషాపుల్లో తనిఖీలు చేసేది. పర్మిట్ రూమ్స్ లో తనిఖీలు చేసేది. కల్తీ మందు సప్లై చైన్ మొత్తం బ్రేక్ చేసేవాళ్లు.నియోజకవర్గాల వారీగా తనిఖీలు చేసి మొత్త కల్తీ మద్యం ఫ్యాక్టరీలను బయటకు తీసేవాళ్లు. అలా ఎందుకు జరగలేదు? కారణంచంద్రబాబు ఇలా డైవర్ట్ ఎందుకు చేస్తున్నాడో తెలియనిది కాదు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి నకిలీ యూనిట్లు ప్రతి నియోజకవర్గంలో ఉన్నాయి. వాటినుంచి యథేచ్ఛగా లిక్కర్ షాపులకు, బెల్టుషాపులకు సప్లై అవుతోంది. ఒక బాటిల్‌లో కోసం చేస్తున్న ఖర్చు కేవలం రూ.10లు మాత్రమే. కాని వారికి బాటిల్ దగ్గర రూ.90 లు మిగులుతుంది. ప్రతి ఏటా చూస్తే వేలాది కోట్ల దందా ఇది. పై నుంచి కింది స్థాయి వరకూ పంచుకుంటున్నారు.అందుకనే ఈమధ్యకాలంలో 99ల లిక్కర్ను, చీప్ లిక్కర్ను ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వం నియంత్రించింది. ఉద్దేశ పూర్వకంగా ఆర్డర్లు నియంత్రిస్తున్నారు. దీనికి కారణంగా.. వీటిస్థానంలో నకిలీ మద్యాన్ని ప్రవేశపెట్టడానికి వీలుగా వారి మాఫియా సదుపాయం, సౌలభ్యం కల్పించడమే. దీనిపైకూడా సమగ్ర వివరాలతో మరోసారి ప్రజలముందుకు వస్తాం అని కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు..ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు,మండల నటులకు నాయకులు,మహిళలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..



# శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజీకి జాతీయ స్థాయిలో విశిష్ట గౌరవం!



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 13. (నంది పత్రిక ):నంద్యాల: ఎడుస్కిల్స్ సంస్థ నిర్వహించిన ఎడుస్కిల్ల విర్చ్యువల్ ఇంటర్న్షిపు లో, నంద్యాలలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజీ ఆల్ ఇండియా ర్యాంకింగ్స్‌లో 6వ స్థానం సాధించింది. ఈ ర్యాంకింగ్స్‌ను ఏఐసీటే మరియు నేషనల్ ఇంటర్న్షిప్ పోర్టల్ మద్దతుతో ఎడుస్కిల్స్ ప్రకటించింది.ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ కహోర్ట్ 10, 11 మరియు 12 (అక్టోబర్ 2024 నుండి జూలై 2025 వరకు)లో విద్యార్థులు అత్యధికంగా వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లను విజయవంతంగా పూర్తి చేయడం ఆధారంగా ఈ ర్యాంకింగ్ నిర్ణయించబడింది.శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ కాలేజీ విద్యార్థుల కృషి, అధ్యాపకుల నిబద్ధత, మరియు కెరీర్ డెవలప్మెంట్ సెల్ చురుకైన కార్యక్రమాల ఫలితంగా ఈ జాతీయ స్థాయి గుర్తింపు దక్కింది. ఈ విజయంతో మా సంస్థ ప్రతిష్ఠ మరింత ఎత్తుకు చేరుకుంది” అన్నారు.శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల అఖిల భారత స్థాయిలో ఇంటర్న్‌షిప్‌ల విభాగంలో 6వ స్థానం సాధించినందుకు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ గారు అభినందనలు తెలిపారు. గత సంవత్సరం కూడా ఈ కళాశాల 5వ స్థానం సాధించిన విషయం గుర్తుచేసుకుంటూ, ఈ విజయాన్ని సాధించడానికి కృషి చేసిన ప్రిన్సిపల్ గారికి, అధ్యాపక బృందానికి, విద్యార్థులకు మరియు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ తరహా విజయాలు కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచుతున్నాయని, రాబోయే సంవత్సరాల్లో మరిన్ని జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కెరీర్ డెవలప్మెంట్ సెల్ డీన్ జే. డేవిడ్ సుకీర్తి కుమార్ తెలిపారు ఎడుస్కిల్స్ వంటి ప్రఖ్యాత సంస్థల సహకారంతో మా విద్యార్థులు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటున్నారు.

# భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేద్దాం.

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 13. (నంది పత్రిక ):నంద్యాల జిల్లాలో ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటనను విజయవంతం చేద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. సోమవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అష్టాదశ శక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగం రెండూ ఒకేచోట ఉంటూ భూమికి నాభిలా భకైలాసంగా విరాజిల్లుతూ నిత్య పూజలు అందుకుంటూ రాష్ట్రంలోనే రెండవ ప్రముఖ పుణ్య క్షేత్రంగా నంద్యాల జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలానికి భారత ప్రధానమంత్రి రావడం ఎంతో శుభపరిణామమనీ, రాయలసీమ అభివృద్ధికి ప్రధానమంత్రి పర్యటన ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యేక పూజలు, దర్శనం అనంతరం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు లబ్ది చేకూరే అంశం, రాయలసీమ అందులో నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధిపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగించనున్నారని ఆమె తెలిపారు. ఈ బహిరంగ సభ సుమారు 3 లక్షలకు పైగా ప్రజలతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. రాయలసీమ, ఉమ్మడి కర్నూలు జిల్లా, ముఖ్యంగా నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అనుచరులు అధిక సంఖ్యలో తరలివచ్చి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# భారత ప్రధాని నరేంద్రమోడీ పర్యటనకు నంద్యాల సిద్ధం కావాలని భూమా బ్రహ్మానందరెడ్డి పిలుపు



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 13 . (నంది పత్రిక ):ఈ నెల 16వ తేదీన భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉమ్మడి నంద్యాల%-%కర్నూల్ జిల్లాల పర్యటనను పురస్కరించుకుని, నంద్యాల మునిసిపల్ టౌన్ హాల్‌లో కూటమి నేతల సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాన మంత్రి హెూదాలో మొట్టమొదటిసారిగా నంద్యాల జిల్లాకు వస్తున్న నరేంద్ర మోడీ కి జిల్లా ప్రజలందరూ ఘనస్వాగతం పలకాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంతో రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న అడుగులను ఆయన ప్రశంసించారు. భూమా బ్రహ్మానందరెడ్డి గారు మాట్లాడుతూ, “సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ కావడం ప్రజల విశ్వాసానికి నిదర్శనం. ఈ విజయానికి రాష్ట్ర నాయకత్వం తో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా కారణం” అని అన్నారు.కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలు ప్రజల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తాయని, వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ అక్టోబర్ 16న కర్నూలు జిల్లా నన్నూరులోని రాగమయూరి వెంచర్ వద్ద భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు నంద్యాల, కర్నూలు జిల్లాల ప్రజలు విస్తృతంగా హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు పరిశీలకులుగా వచ్చిన ప్రత్తిపాడు శాసన సభ్యులు బుర్లా రామాంజనేయులు , శాప్ ఛైర్మెన్ అనిమి రవి నాయుడు , నంద్యాల నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు ఆలం నరసానాయందు , బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, జనసేన నంద్యాల సమన్వయకర్త సుధాకర్, జిల్లా ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుని ఘనంగా జన్మదిన వేడుకలు

చాగలమర్రి. అక్టోబర్ 13 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం నాగళ్ళపాడు గ్రామంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు పుట్టినరోజు వేడుకలు అత్యంత అద్భుతంగా జరుపుకున్నారు. వల్లంకొండు సాయి సుదర్శన్ రావు వృద్ధుల మధ్యలో కేక్ కట్ చేసి టిఫిన్ ఏర్పాటు చేసి తన ఆనందాన్ని వృద్ధులతో గడిపారు. వల్లంకొండు సాయి సుదర్శన్ రావు మాట్లాడుతూ నేను దాదాపుగా 5 సంవత్సరాల నుంచి ఇలాంటి సేవా కార్యక్రమాలు నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో చేస్తున్నాను అని తెలిపారు.ఎంతో మందికి ఆశ్రమంలో ఆశ్రయం కల్పించామన్నారు.ఇప్పటికీ కూడా ఎక్కడైనా చుట్టూ పక్కల గ్రామాల్లో , చాగలమర్రి పట్టణంలో బోజనాలు మిగిలితే లేని వారికి అన్నం పెడుతుంటాను.ఇలాంటి కార్యక్రమములు చేయడం వల్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను.ఈరోజు నాకు చాగలమర్రి పట్టణ ప్రజలు , గ్రామ ప్రజలు , మండల ప్రజలు , ఇన్స్టాగ్రామ్ ఫాలోవర్స్ , ఫేస్బుక్ ఫాలోవర్స్ , వాట్సప్ లలో నాకు బర్త్డే విశేష్ తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో వల్లంకొండు సాయి సుదర్శన్ , వృద్ధులు , కాశీనాథ్ పాల్గొన్నారు.



# మోడీ పర్యటనను వ్యతిరేకించండి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి బి.వెంకట స్వామి



కర్నూలు నంది పత్రిక...... కర్నూలు నగరంలో గోకారి భవన్ నందు ప్రజాసంఘాల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 15వ తేదీన జరుగు నిరసన ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం 10 సార్లు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ రాష్ట్రానికి గాని మన జిల్లాకు గాని ఎటువంటి లాభం చేకూరాలేదని ప్రతి బడ్జెట్లోనూ మనకు మొండి చెయ్యి చూపించే తప్ప మనకు తగిన ప్రాధాన్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇవ్వలేదని ఆ రకంగా కుట్రలు పన్నారని వారు వివరించారు. తిరుపతిలో తిరుమల వెంకన్న సాక్షిగా బహిరంగ సభలో 5 కోట్ల ఆంధ్ర ప్రజలకు ప్రత్యేక హోదా ఇస్తామని అది కూడా 15 సంవత్సరాల వరకు ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పిన మోడీ ,షాలు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామికి శఠగోపం పెట్టిన ఘనత వీరిదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్కటి కూడా విభజన హామీలు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ డిక్లరేషన్ ప్రకటిస్తామని చెప్పిన బిజెపి నాయకులు ఎందుకు అమలు చేయలేదని వారు ప్రశ్నించారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏది అని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మేస్తాం అంటున్నారు ఇదేనా మీరు మాకు చెప్పే దేశభక్తి అని వారు ప్రశ్నించారు. ఈ జిల్లాకు రాష్ట్రానికి మీరు చేసిన అభివృద్ధి ఏమిటి అని వారు ప్రశ్నించారు. అన్ని రకాలుగా కర్నూలు జిల్లా కి మొండి చేయి ఇచ్చారని ఎద్దేవా చేశారు అమరావతి రాజధాని అభివృద్ధి కోసం చెంబు నీళ్లు ,గుప్పెడు మట్టి ఇచ్చిన సంగతి గుర్తుందని వారు వివరించారు. 16 నెలలలో మీరు నాలుగు సార్లు మా రాష్ట్రానికి వచ్చారని రాష్ట్ర అభివృద్ధి కోసం ఏం చేశారని ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు నోటిఫికేషన్ ఎక్కడ ఇచ్చారని రాష్ట్రానికి ఇచ్చిన ఉద్యోగాలు ఎన్ని అని అన్నారు. విద్యా వ్యవస్థను కాసాయికరణ, ప్రైవేటీకరణ చేయడానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చారని ఇది దేశ విద్యారంగానికి పెనుప్రమాదమని అన్నారు. కావున ఈనెల 16వ తేదీన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా పర్యటనను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.భాస్కర్, జోహలపురం రాజు, సురేష్ నాయక్, మహేంద్ర, రమణ, రవి, తిరుపాల్, ఓబులేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సొంత బస్సులను ఏర్పాటు చేసుకోవాలి




కర్నూలు నంది పత్రిక........రాష్ట్ర ప్రభుత్వం స్వతహాగా బస్సులను కొనుగోలు చేసుకోవాలని జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్త కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఈనాటికి ఎర్ర బస్సులు చూడని పరిస్థితి నెలకొని ఉందని , రోడ్ల దుస్థితి బాగోలేదని ఆయన తెలిపారు .బస్సుల సంఖ్యను పెంచడం ఎంతో అవసరమని ఉన్న ఆర్టీసీ బస్సులను ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ జిల్లాలో పర్యటించేటప్పుడు రాష్ట్రంలో ఉన్న పలు జిల్లాల నుండి బస్సులను వాడుకోవడం వల్ల సామాన్యుడు రోజువారిగా వెళ్లే బస్సులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులలో ఉచితంగా మహిళలకు ప్రయాణం చేయడం మంచిదే కానీ బస్సుల సంఖ్యను పెంచకపోవడం బాధాకర విషయం అన్నారు . ప్రభుత్వం త్వరలో 1500 కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని మీడియాలో కథనం వచ్చిందని అందులో 1050 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసేందుకు సిద్ధపడుతున్నట్లు తెలిసిందని ఆయన తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులు కంటే గ్యాస్ తో నడిపే బస్సులను వినియోగించడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం వివిధ కార్యక్రమాలకు ప్రస్తుత ఆర్టీసీ బస్సులను వినియోగించడం సరికాదని ఆయన తెలిపారు. ప్రభుత్వ స్వయంగా బస్సులను కొనుగోలు చేసి ప్రైవేట్ డ్రైవర్లతో ఆయా కార్యక్రమాలకు వినియోగించుకుంటే అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. ప్రభుత్వం వెంటనే గ్రామీణ ప్రాంతంలో మెరుగైన రోడ్లను వేయించి క్రమం తప్పకుండా బస్సులు నడపడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఉండాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం వెంటనే బస్సుల సంఖ్యను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి శాసనసభ్యుడు పార్టీలకు అతీతంగా ఒక బస్సును కొనుగోలు చేసి ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వాలని ఆయన కోరారు అదే విధంగా ఆర్టీసీ బస్సులో శాసనసభ్యులు ఎంపీలు ప్రయాణం చేయాలని ఆయన కోరారు.

కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్ధవంతంగా పని చేయాలి

## ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్



కర్నూలు, నంది పత్రిక......కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలని ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ తెలిపారు.. సోమవారం ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో కంట్రోల్ రూమ్ పని తీరు పై ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ లో పని చేసే వారు 24 గంటలు షిఫ్ట్ ల వారిగా డ్యూటీ లు వేసుకొని ప్రతి 3 గంటలకు ఒకసారి అని టీం ల నుండి సమాచారం తెప్పించుకోవాలన్నారు..ప్రతి యొక్క టీమ్ చేస్తున పని ఏ రకంగా జరగాలో ఆ రకంగా జరుగుతుందా? లేదా? సరైన సమయంలో పనులు మొదలుపెట్టారా? లేదా? నిర్దేశించిన సమయంలో పని పూర్తయిందా? లేదా? అనే వివరాలను సేకరించి తెలియజేయడానికే కంట్రోల్ రూమ్ లో టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు..... ఎస్ ఎం ఎస్ రూపంలో జరుగుతున్న పనుల గురించి వివరాలు పంపాలన్నారు.. ముఖ్యంగా ఏ పని పురోగతి లేదు అనే విషయాలను హైలైట్ చేసి పంపాలన్నారు.. సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి, ఐఏఎస్ అధికారి విజయ సునీత, దినేష్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, సచిన్, తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ బాలికా దినోత్సవం



కర్నూలు నంది పత్రిక..... ఆంధ్రప్రదేశ్ మైనారిటీ రెసిడెన్సియల్ పాఠశాలలో పంచలింగాల నందు " అంతర్జాతీయ బాలికా దినోత్సవం" సందర్భంగా జిల్లా మాస్ మీడియా అధికారి ప్రకాశ్ రాజు ఆద్వర్యంలో " ఆడపిల్లలను రక్షిద్దాం – ఆడపిల్లలను చదివిద్దాం ( బేటి పడావో – బేటి బచావో ) మరియు కిషోర భాలికల లో ఫోషకాహార ప్రాముఖ్యత అనే అంశాల పై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "జాతీయ బాలికా దినోత్సవం" సందర్భంగా వారం రోజుల పాటు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు . తదుపరి లింగ నిష్పత్తి నందు అసమతుల్యత వల్ల వచ్చే నష్టాల గురించి వివరించారు , ప్రతి భాలిక ఒక లక్ష్యముతో ముందుకు వెళ్ళాలని , అంతేకాకుండా ఆడపిల్లలు చదువు కోవడం వల్ల వారు ఆర్ధిక స్వావలంబన సాదించి వారికి ఉజ్వల భవిష్యత్తు సాకారం అవుతుందన్నారు. కాబట్టి ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతనిద్దాం, చదవనిద్దాం మరియు ఎదగనిద్దాం అని పిలుపునిచ్చారు. సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమే, స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షా ఉండకూడదు నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయం లోనూ తక్కువకాదని తెలిపారు. అందుకే ఈనాడు అన్ని రంగాలలోను స్త్రీలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో చంద్రసేకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ భారతి సీత , భవ్య , ఆరోగ్య కార్యకర్త షీలా , ప్రవల్లిక , ఆశా కార్యకర్త సబేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై పంజా. కాలుష్యంపై సమరం:

### సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప



శిరివెళ్ళ :- (నంది పత్రిక) వరుసగా కురుస్తున్న వర్షాలు ఒక పక్క గ్రామం చుట్టూ మాగాణి పంట పొలాలు మరో పక్క ఉండటం వల్ల దోమలు స్వైర విహారం చేయడానికి ప్రయత్నిస్తుండగా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప కాలుష్య నివారణ చర్యలతో ముందుగానే పంజా విసురుతున్నారు.ఇక్కడ, అక్కడ అనే తేడా లేకుండా ఏదో ఒక గ్రామాలలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, చలి జ్వరాలు పంజా విసురుతున్న నేపథ్యంలో కోటపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ పారిశుధ్య నివారణ చర్యలు ముమ్మరంగా చేపడుతున్నారు.సీజనల్ వ్యాధులకు కారణమవుతున్న దోమలను నియంత్రించేందుకు కోటపాడు గ్రామంలో వాడవాడలా కాలుష్య నివారణ చర్యలు చేపట్టారు.సీజనల్ వ్యాధులకు కారణమైన దోమలను నియంత్రిస్తే వ్యాధులు తగ్గిపోతాయనే అభిప్రాయంతో దోమల నివారణకు ఉక్కుపాదం మోపుతున్నారు.వ్యాధులు ప్రభలక ముందే ముందు జాగ్రత్త చర్యగా పరిసరాల పరిశుభ్రతకు కృషి చేస్తూనే దోమల పై దండ యాత్ర చేస్తున్నారు.గ్రామంలోని డ్రైనేజీ కాలువలు మురికి నీటి ప్రవాహంలలో నీరు నిలువ ఉండకుండా దోమలు బ్యాక్టీరియా లార్వాలపై శానిటేషన్ కెమికల్ తో పాటు పాగింగ్ స్ప్రే ద్వార ఉక్కుపాదం మోపుతూ ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచంలా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర చర్యలు చేపట్టారు.గ్రామంలోని ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామనిప్రజల ఆరోగ్య రక్షణకు అభివృద్ధికి అధిక ప్రాదాన్యత ఇస్తున్నానని సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప తెలియజేశారు. గ్రామ ప్రజల ఆదరాభిమానాలు ఉన్నంతవరకు అభివృద్ధి సంక్షేమం ఆరోగ్యం అందించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప. పంచాయతీ సెక్రెటరీ మనోహర్. గ్రామ నాయకులు వంకదార సుబ్బా సత్యనారాయణ గారు స్పష్టం చేశారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పశువుల కొట్టం దగ్ధం

### గేదెలకు తీవ్ర గాయాలు



రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 13 (నంది పత్రిక): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి, పశువుల కొట్టం దగ్ధం కావడంతో పాటు పలు పశువులకు గాయాలైన సంఘటన రుద్రవరం మండలం పేరూరు గ్రామంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తప్పేట నాగ శేషు అనే రైతుకు సంబంధించిన పశువుల కొట్టంలో సోమవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రమాదాన్ని గమనించిన బాధితుడు నాగ శేషు వెంటనే స్పందించి పశువులను కొట్టం నుంచి బయటకు తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో 1 ఆవు, 2 గేదెలు, 2 దూడలు, 4 లేగదూడలు, 3 మేకలు, మేక పిల్లలు ప్రమాదానికి గురయ్యాయి. వీటిలో 3 పెద్ద గేదెలు తీవ్రంగా గాయపడినట్లు బాధితులు మరియు గ్రామస్తులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న వెంటనే మండల పశువైద్యాధికారి డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యాన్ని అందించారు. ఈ అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతు తప్పేట నాగ శేషును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 46 వినతులు




తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్13 నంది పత్రిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 46 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 36 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ, కార్పొరేటర్ దూది కుమారితమ వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. లక్ష్మీపురం కూడలి పనులు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ ఎస్. కె. బాబు ఫోన్ ద్వారా కోరారు. యాదవ వీధిలో త్రాగునీటిలో మురుగు నీరు కలుస్తున్నాయి పరిష్కరించాలని, పింఛన్ ఇప్పించాలని, కోర్లగుంట రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, మురుగునీటి కాలువలు శుభ్రం చేయాలని, యాదవ వీధిలో రోడ్డు నిర్మించాలని, కూరపాటి లే అవుట్ వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టాలని, కోర్లగుంట మారుతీ నగర్ లో వర్షపు నీరు నిలిచి పోతున్నది పరిష్కరించాలని, ఏ ఆర్ హాస్పిటల్ రోడ్డులో అనధికారిక నిర్మాణాలు అడ్డుకోవాలని, కుక్కల సమస్య పరిష్కరించాలని, ఎల. ఎస్. నగర్ నందు కాలువలు మరమ్మత్తు చేయాలని, నగరంలోని ఓపెన్ డ్రైన్స్ లో చెత్త వేయకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా సమస్యలను అధికారులకు పంపామని త్వరగా పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## సూపర్ జి.ఎస్.టి. 2.0 తగ్గింపును సద్వినియోగం చేసుకోండి



తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్13 నంది పత్రిక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ జి.ఎస్.టి. 2.0 తగ్గింపు వలన కలిగే ప్రయోజనాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య పిలుపునిచ్చారు. సూపర్ జీఎస్టీ 2.0 వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం నుండి టౌన్ క్లబ్ కూడలి వరకు నగరపాలక సంస్థ, జిఎస్టి సిబ్బంది స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ సూపర్ జి.ఎస్.టి. 2.0 పై నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశలా మేరకు సచివాలయాల పరిధిలో కార్యక్రమాలు నిర్వహించామని, కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో ప్రత్యేకంగా పోటీలు నిర్వహించామని తెలిపారు. స్కూటర్ ర్యాలీ ద్వారా కూడా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ నెల 19 వ తేదీ వరకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జి.ఎస్.టి. పన్ను రేటును రెండు స్లాబ్‌లుగా మార్చాయని, అంటే 28శాతం నుండి 18 శాతం మరియు 12 నుండి 5 శాతం కి తగ్గించబడిందని తెలిపారు. అలాగే కొన్ని వస్తువులు 0% అమలులోకి వచ్చాయని తెలిపారు. ఈ సూపర్ జి. ఎస్. టీ 2.0 తగ్గింపుని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, నగరపాలక, జి.ఎస్.టీ. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఓర్వకల్లు మండలం, కాల్వబుగ్గ శ్రీ బుగ్గరామేశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్తలు మరియు చైర్మన్ ల ప్రమాణ స్వీకారం





కర్నూలు నంది పత్రిక...... ఓర్వకల్లు మండలం, కాల్వబుగ్గ శ్రీ బుగ్గరామేశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్తలు మరియు చైర్మన్ ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్య%శీ% ఎమ్మెల్యే,అసెంబ్లీ కమిటీ చైర్ పర్సన్ గౌరు చరిత రెడ్డి మరియు ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నేత నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి . ఈ సందర్భంగా గౌరు దంపతులు మాట్లాడుతూ.. బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని,ఈ నెల16 తేదీన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా..భారీ ఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ , టీటీడీ పాలక మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది...

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేద్దాం. డాక్టర్ మందుల రామకృష్ణ



సిరివెళ్ల (నంది పత్రిక) ఈనెల 16వ తేదీ భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో విచ్చేస్తున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు %ూ.ఎ.చీ%. మాధవ్ గారి ఆదేశాల మేరకు బహిరంగ సభకు ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని కూటమి నాయకులు కార్యకర్తలు అందరం భారీ జన సమీకరణతో పాల్గొని బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేద్దామని బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ మందుల రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగావారు మీడియాతో మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలను వాటి వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అందులో ముఖ్య ఉద్దేశంలో భాగంగా ఈ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు బిజెపి రాష్ట్ర నాయకుడు %ూ.ఎ.చీ%. మాధవపాల్గొనున్నారని అన్నారు. పీఎం నరేంద్ర మోడీ సభను బాధ్యతగా తీసుకొని ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా విజయవంతం చేద్దామని వారు పిలుపునిచ్చారు.

# పిజిఆర్ యస్ లో అందిన ప్రతి అర్జీకి పారదర్శకత, నాణ్యతతో పరిష్కారం చూపాలి.





## అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నిర్ణీత గడువులోపుగానే పరిష్కరించాలి. అర్జీలు రీఓపెనుకు ఆస్కారం లేకుండా చూడాలి. పిజిఆర్ యస్ లో అందిన అర్జీలు 224. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

**ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబరు 13నంది పత్రిక:** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర రావు, డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, జడ్పీ సిఇవో యం.శ్రీహరి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ, సర్వే ఏడి అన్సారీలు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా అధ్యయనం చేసి తమ సిబ్బందితో నిర్ణీత గడువు లోపుగానే పరిష్కారం చూపాలన్నారు. ఒక్కోసారి ఫిర్యాదు పరిష్కారానికి కొంత సమయం అవసరం ఉన్నప్పుడు సంబంధిత విషయాన్ని ఫిర్యాదుదారులతో స్వయంగా అధికారులు మాట్లాడాలని అన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెనువెంటనే సంబంధిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని, అర్జీలు రీఓపెన్ కాకుండా సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు.

**ఈ రోజు పిజిఆర్ యస్ లో వచ్చిన అర్జీలలో కొన్ని.** దెందులూరు మండలం సానిగూడెంకు చెందిన తోట పోతురాజు నా పంట భూమికి రీ సర్వే చేయించి, ఆన్లైన్ చేయించాలని అర్జీ ఇచ్చారు, చింతలపూడి మండలం పొనుకుమాడు గ్రామానికి చెందిన చిట్టూరి రవీంద్రబాబు మా గ్రామంలో దేవుడి మాన్యం భూమిని కబ్జా చెయ్యాలని కొందరు నకిలీపత్రాలు సృష్టించి ప్రయత్నం చేస్తున్నారు. పూర్తి విచారణ చేసి న్యాయం చెయ్యాలని కోరారు, ముసునూరు మండలం గోపవరంకు చెందిన కె.వెంకటేశ్వరమ్మ నా భర్త చనిపోయారు. ఇద్దరు పిల్లలుతో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. ఏ బ్యాంకులో ఏటువంటి ఋణాలు లేవు కాని జాతీయ బ్యాంకులో మూడు రకాలు ఋణాలు ఉన్నాయని బ్యాంకు నుండి కబురు చేశారు. విచారణ చేసి ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు, జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంకు చెందిన వీరంకి సురేష్ ఆర్ %ద% ఆర్ ప్యాకేజీలో నాపేరుకు బదులు వేరేవారికి నష్టపరిహారం ఇవ్వడం జరిగింది, విచారణ చేసి నాకు పరిహారం ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆచరణలో అమలు కాని నూతన జీఎస్టీ పాలసీ

**పాములపాడు అక్టోబర్ 13 (నంది పత్రిక) –:** పాములపాడు మండలంలో జీఎస్టీ తగ్గించామని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో మాత్రం అది అమలు కావడం లేదనే విమర్శలుదారాళంగా వినబడుతున్నాయి. ఓ పక్క ఉన్నతాధికారులు నెత్తినోరు బాదుకున్నాకిందిస్థాయి అధికారులకు మాత్రం చీమకుట్టినట్టయినా లేదు. ఇక వినియోగదారుడికి మాత్రం జీఎస్టీ పోటు తప్పడం లేదు. పాములపాడు మండలంలో ఉన్న కిరణం, మందుల ,ఇతర షాపులాల్లో మాత్రంజీఎస్టీ అమలు కావడం లేదు. ఆడిందే ఆట పాడిందే పాటగా అన్నచందంగా ఉంది. అదేవిధంగా మెడికల్ షాపుల్లో ఇచ్చే బిల్లులే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం. బ్రాందీషాపులు కూడా ఇదేకోవకు చెందుతాయి. జీఎస్టీ తగ్గింపు ఫలాలు అందరికీ అందాలన్న ఆలోచనతో ప్రభుత్వం చేపడితే కొంతమంది అధికారులు తమ జేబులు నింపుకునే ప్రయత్నంలో ఉన్నట్లు సమాచారం. ఏదిఏమైన ఉన్నతాధికారులు శ్రద్ధా తీసుకుని జీఎస్టీ విధానం అమలయ్యేలా చూస్తే ప్రజలకు మేలు జరుగుతుందని మండల ప్రాంతల వాసులు కోరుతున్నారు. ప్రతి మనిషికి వారివారి ఆర్థిక స్థితిగతులను బట్టి పేద, మధ్యతరగతి, ఎగువ మధ్య తరగతి వంటివి కేటాయించబడినప్పటికీ కూడా వారందరికీ ప్రాణాధారమైన గాలి, నీరు ఒక్కటే అన్నట్టుగా, వైద్యం, వైద్యఔషధాలు (మందులు) కూడా ఒక్కటే అనే విధానాన్ని గుర్తించిన ప్రభుత్వం వైద్య విధానాన్ని అత్యవసర సేవలుగా ప్రభుత్వం పరిగణించడమే జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జిఎస్టి తగ్గింపు పై ప్రతి గ్రామాలలో జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే ఏ ఒక్క




షాపులను కూడా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీఎస్టీ తగ్గింపు, వాటి ఫలాలు అన్ని తరగతుల వారికి అందాలి అనే మంచి కార్యక్రమానికి కొన్ని షాపులు యజమానులు తమ సొంత జేబులు నింపుకుంటున్నారే కానీ జీఎస్టీ తగ్గింపు పై నిత్యవసర సరుకులు ఇతర వస్తువులు పై ధరలు తగ్గించడం లేదు :

**జిల్లా అధికారులు నెత్తీ నోరు బాదుకున్నా వినకు :** సవరించిన జీఎస్టీ రేట్లను అమలు పరచండి మహాప్రభో అంటూ జిల్లా ఉన్నతాధికారులు నెత్తి నోరు బాదుకుంటూ రోజులో కనీసం నాలుగు గంటల సమయం ఈ కార్యక్రమాన్ని ప్రచారం చేయడానికి కేటాయించినప్పటికీ కూడా అది ఆచరణలో సాధ్యం కావడం లేదు. అందుకు ప్రత్యక్ష సాక్ష్యంగా కొన్ని డిపార్ట్మెంటల్ స్టోర్స్, మందుల షాపులు, బ్రాందీ షాపులు వంటివి కూడా వీటి కోవలోకే. చెందుతాయి. ఒకటి నిత్యవసరం, ఒకటి అత్యవసరం, మరొకటి కొంతమందికి మాత్రమే అత్యవసరం. ఏది ఏమైనప్పటికీ వీటి వద్ద మాత్రం పాత జిఎస్టి పద్ధతే ఇప్పటికీ కొనసాగించడంలో కొంతమంది అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, తమ జేబులు నింపుకునే ప్రయత్నంలో ఎన్ని ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయో వాటన్నిటినీ ఉపయోగించుకునే విధంగా వ్యూహాలు పన్నుతున్నారు.

**యథేచ్ఛగా ఎంఆర్పీ ధరలకే విక్రయాలు :**

మండలంలో ఉండేషాపులలో ఇప్పటికీ యథేచ్ఛగా ఎమ్మార్పీ లకి మందుల అమ్మకాలు జరుపుతూ అందుకు సంబంధించిన బిల్లులను సైతం నిర్భయంగా వినియోగదారులకు అందజేస్తున్నారు. కానీ అదే షాపులో ఒక మూల గోడకు ఒక ప్రకటన అంటించి ఉంటుంది 22 సెప్టెంబర్ నుంచి తగ్గించిన జిఎస్టి ధరలు అందుబాటులో ఉన్నవి.... కానీ అది గోడకు అంటించిన కాగితం కాబట్టి కదలలేని స్థితిలో ఉండడంతో గత్యంతరం లేని స్థితిలో మందులు కొనుగోలుదారులకు ఉపయోగపడే స్థితిలో లేకపోవడం ఆశ్చర్యకరం. వినియోగదారుడు మనసులో ఇవన్నీ మనకి అవసరమా?

అనే ఆలోచన పుడుతున్నాయి. చిన్న షాపుల నుంచి పెద్ద షాపుల మొదలుకొని జీఎస్టీ తగ్గింపు మండలంలో ఎక్కడా లేదు ,వ్యాపారస్తుడి లాభాలకు మొదటి అడుగు. అంతేకాకుండా అతనికి అండగా నిలిచిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం వల్ల షాప్ యజమానులు జేబులు బరువులు పెంచుకుంటున్నారు. జిఎస్టి తగ్గింపు ప్రతి ఒక్క షాపు లో తగ్గింపు ధరలు చూపుతూ , నిత్యవసర వస్తువులు అమ్మకాలు చేయాలని మండలములోని ప్రజలు కోరుకుంటున్నారు.

# జోరు వానలో నీట మునిగిన పల్లపు ప్రాంతాలను పరిశీలిన జిలా కలెక్టర్..





## గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా భీమవరం పట్టణంలో పల్లపు ప్రాంతాల ముంపు.. యుద్ధ ప్రాతిపదిన మున్సిపల్ సిబ్బంది డ్రైయిన్ లలో చెత్తా, చెదారం, అడ్డంకులను తొలగించి నీటి తొలగింపుకు చర్యలు చేపట్టాలి... భవిష్యత్తులో ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా శాశ్వత చర్యలకు ప్రణాళికలను రూపొందించాలి... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 13 నంది పత్రిక** సోమవారం ఉదయం జోరు వానలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సుమారు రెండు గంటల పాటు భీమవరం పట్టణంలోని రజకుల కాలనీ, హౌసింగ్ బోర్డ్, ఇందిరమ్మ నగర్, మెంటేవారి తోట, పిపి రోడ్డు ప్రదేశాలలో భారీ వర్షాలకు నీరు చేరిన లోతట్టు ప్రాంతాలలో కలియతిరిగి పరిశీలించి మున్సిపల్ అధికారులకు అత్యవసర ఆదేశాలను జారీ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా శాశ్వత చర్యలకు ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన నీరు చేరిన ప్రాంతాల్లోని డ్రైయిన్ లలో చెత్తా,చెదారం, అడ్డంకులను తొలగించడంతోపాటు రోడ్డుకు ఇరువైపులా మెరక ప్రాంతాలను చదువు చేయాలని ఆదేశించారు. ప్రోక్లైన్లను ఏర్పాటు చేసి నిలిచి ఉన్న వర్షం నీటిని తొలగిపోయేందుకు మార్గాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నీరు తొలగినచోట చెత్త చెదారం, బురద మట్టిని వెంటనే తొలగించడంతోపాటు, బ్లీచింగ్ చల్లించాలని తెలిపారు. ఏదైనా ఇబ్బందులు ఉంటే మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని, జిల్లా కేంద్రమైన భీమవరం పట్టణంలో ఇటువంటి పరిస్థితి ఎదురు కాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ ఉద్యోగుల పైన ఉందని, సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తాగునీటిని కూడా క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. పి పి రోడ్ లోని రిలయన్స్ పెట్రోల్ బంకు, గోడౌన్ ల మధ్య ఎన్ హెచ్ రోడ్డుకు ఇరువైపులా నీరు నిలవడంతో కొత్తగా వేసిన రోడ్డు కూడా పాడవడంపై పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబంధించిన అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రోడ్లు వేస్తే సరిపోదని, నీళ్లు నిలిచిపోతే రోడ్లు ఉంటాయా అని ప్రశ్నించారు. రోజు వందలాదిమంది ఇదే రోడ్లపై వెళ్తూ ఉంటారని, వర్షాల కారణంగా నీరు నిలవడంతో రోడ్డు దెబ్బతింటే ప్రజలు జిల్లా యంత్రాంగాన్ని నిందించడం జరుగుతుందని, రహదారుల ఇంజనీరింగ్ అధికారులు అలసత్వంగా ఉంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఈ సందర్భంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్ త్రినాథరావు, ఎంహెచ్ఓ సోమశేఖర్, డి ఈ లు, ఏఈలు, హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని ప్రముఖులు తదితరులు ఉన్నారు.



# దేశ సమగ్రతే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

## పాములపాడు లో శతాబ్ది ఉత్సవాలు–:



**పాములపాడు అక్టోబర్ 13 (నంది పత్రిక):–** దేశాన్ని సమైక్యంగా ఉంచడమే ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) లక్ష్యమని నంద్యాల జిల్లా సరికి ప్రముఖ్ వెంకట మోహన్ అన్నారు. మండల కేంద్రమైన పాములపాడు లో శ్రీ చౌడేశ్వరి ఆలయ ఆవరణంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పొందిన భారతదేశాన్ని ఏవిధంగా కాపాడుకోవాలన్న లక్ష్యంతోనే 1925 విజయదశమి రోజున ఆర్ఎస్ఎస్ను స్థాపించినట్లు తెలిపారు. అప్పటి నుంచి నేటి వరకు అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ ఆర్ఎస్ఎస్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా గుర్తింపు దక్కించుకుందన్నారు. వందేళ్లుగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, దేశాభివృద్ధిలో ఆర్ఎస్ఎస్ సేవలు మరువలేనివన్నారు. దేశంలో ఎక్కడ విపత్తు ఏర్పడినా మొదటగా ఉండేది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలే అన్నారు. శ్రీ వివేకానంద హై స్కూల్ వ్యవస్థాపకులు ఆర్ ఎస్ ఆర్ గోపాల్ మాట్లాడుతూ సమగ్రతను ప్రపంచానికి వివరిస్తూ విపత్తుల నుంచి ప్రజల్ని రక్షించడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో ఆర్ఎస్ఎస్ నిస్వార్థంగా పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ ప్రచార కార్యకర్త మహేష్ చల్లా దామోదర్ రెడ్డి, సత్యమయ్య, పెద్ద సుబ్బారెడ్డి, టి ఎన్ ఆర్ నాగరాజు, సాయి కృష్ణ, పుల్లయ్య, బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్, లింగాల గోపాల కృష్ణయ్య, బ్రహ్మయ్య ఆచారి, పెంచికపల్లె నాగలింగమయ్య, ఆవులయ్య, జూటూరు రమేష్ ఆచారి, నాగేంద్రుడు, నాగేష్, తుమ్మలూరు నారాయణ శెట్టి, తిక్క స్వామి పుల్లయ్య వేంపెంట రామకృష్ణుడు బానకచర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న మార్క్‌ఫెడ్ కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి : సిపిఐ ( ఎంఎల్) లిబరేషన్ డిమాండ్



మినీ మార్కెట్ యార్డులు ఏర్పాటు చెయ్యాలి. సిపిఐ ( ఎంఎల్) లిబరేషన్ డిమాండ్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు జూపాడుబంగ్లా సెప్టెంబర్ 13 (నంది పత్రిక) మండల కేంద్రంలోని సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్దా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో గోపికృష్ణ ,ఏఓ కృష్ణారెడ్డి కి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. కిసాన్ మహాసభ తాలూకా అధ్యక్షులు చెరుకుచెర్ల గాబ్రియల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు జూపాడుబంగ్లా మండలంలో గత సంవత్సరము కంటే ఈ సంవత్సరం మొక్కజొన్న విస్తీర్ణం పెరిగింది అన్నారు . రైతులు అతివృష్టి అనావృష్టి తట్టుకొని మొక్కజొన్న పంట సాగు చేశారని వర్షాల వల్ల దిగుబడి శాతం తగ్గింది ప్రభుత్వము 2400 రూపాయలు మద్దతు ప్రకటించిందని అయితే ఇప్పటికే వ్యాపారస్తులు మధ్య దళారులు కుమ్మక్కై మద్దతు ధర కంటే తక్కువ కొనుగోలు చేసిన వారి పైన చట్టపరమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎరువులు విత్తనాలు ధరలు పెరిగాయని పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగాయని పెరిగే ధరలకు అనుగుణంగా క్వింటాల్ ధర 3500 ప్రకటించాలని కోరారు. రైతులకు మొక్కజొన్నలు ఆరబోసుకోవడానికి సబ్సిడీ క్రింద టర్పాల్ పట్టాలు మంజూరు చేయాలని మండల కేంద్రాల్లో మినీ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేసి, వర్షాల వల్ల తడిసిన మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎకరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలని రైతులకు కౌలు రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని ఇన్పుట్ సబ్సిడీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు డి సోమప్ప, శ్రీరాములు, మద్దిలేటి, జిల్లా మహిళా సంఘం నాయకురాలు %వా%.బీబీ,జూపాడుబంగ్లా మండల కార్యదర్శి టి.నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలి.

## అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 13 నంది పత్రిక** సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈరోజు వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలనుంచి 95 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ఈరోజు పిజిఆర్ఎస్ కు అందిన ఫిర్యాదులలో ముఖ్యమైనవి కొన్ని ఈ విధంగా ఉన్నాయి. భీమవరం మండలం పెదగరుకు చెందిన పాలపర్తి జాన్ కెనడి అర్జీని సమర్పిస్తూ, తమ గ్రామంలో ఇళ్ల సరిహద్దులకు చేర్చి చేపలు, రొయ్యలు చెరువులు తవ్వుతున్నారని వారికి ఏ విధమైన అనుమతులు లేవన్నారు. దీనివల్ల మా ఇళ్లకు తీవ్ర నష్టం జరుగుతుందని,ప్రశ్నిస్తే భౌతిక దాడులు, కేసులు పెడుతున్నారని కావున చేపలు, రొయ్యలు చెరువులు సాగు చేయకుండా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.అత్తిలి మండలం, ఈడూరు గ్రామానికి చెందిన కోడె రాంపండు అర్జీని సమర్థిస్తూ, తనకు 1.30 సెంట్ల భూమి ఉందని రీసర్వేలో 1.14 సెంట్లు మాత్రమే చూపిస్తున్నదని, 16 సెంట్లు భూమి పక్క భూమిలో కలిసిందని తిరిగి సర్వే చేసి తగ్గిన 16 సెంట్లు భూమి ఇప్పించాలని కోరారు.పెనుగొండ గ్రామానికి చెందిన దేవ గుప్తాపు లక్ష్మి అర్జీని సమర్పిస్తూ, తన భర్త 2023లో చనిపోయారని తనకు ఎటువంటి ఆదాయము లేదని, జీవనం కష్టంగా ఉందని, దయచేసి వితంతుపించను మంజూరు చేయాలని కోరారు.గణపవరం మండలం కోమట్ల పాలెం గ్రామానికి చెందిన పిట్టా సుబ్బారావు తన ఇంటి స్థలాన్ని పక్కన ఉన్నవారు ఆక్రమించుకున్నారని సర్వే చేసి హద్దులు గుర్తించి తన స్థలాన్ని తనకు ఇప్పించాలని అర్జీని సమర్పించారు.ఇరగవరం మండలం అర్జునుడు పాలెంనకు చెందిన తిరువోలు కుమారి తాను ఫైలేరియా వ్యాధి వలన నడవడానికి చాలా ఇబ్బంది పడుతున్నానని, జీవనాధారం లేదని దయచేసి పింఛను మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు.తణుకు మండలం దువ్వ గ్రామానికి చెందిన పుట్లూరి రాధా వినతి పత్రం సమర్పిస్తూ, తనకు 2001 సంవత్సరంలో ఇంటి పట్టా ఇచ్చారని, చుట్టుపక్కల వారు ఇంటి స్థలాన్ని ఆక్రమించుకున్నారని దయచేసి నా స్థలానికి హద్దులు చూపించి, తనకు అప్పగించాలని కోరారు.ఈ సందర్భంగా పీజీ ఆర్ఎస్ హాలు వెలుపల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అర్జీదారుల సమస్యల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతున్నది జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు. అర్జీదారుల సమస్యల రిజిస్ట్రేషన్ సమయంలో డేటా నమోదులో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం ఉదయం పి జి ఆర్ ఎస్ అర్జీదారులకు అందించే అల్పాహారాన్ని పరిశీలించారు. దూర ప్రాంతాల నుండి కలెక్టర్ కార్యాలయానికి ప్రతి సోమవారం వచ్చే అర్జీదారులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేయడం పట్ల అర్జీదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిపునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని పర్యటన కు 7,500 మంది పోలీసులతో పకడ్బందీ భద్రత

**ప్రధాని పర్యటన ప్రాంతాలలో 200 సిసి కెమెరాలతో గట్టి నిఘా.**

**ప్రధానమంత్రి పర్యటన పరిసరాల ప్రాంతాలలో డ్రోన్ల ఎగురవేత పై నిషేధం.**

**రేపటి( అక్టోబర్ 14 వతేది) నుండి అక్టోబర్ 16 వ తేది వరకు కర్నూలు సబ్ డివిజన్**

**భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం ... జిల్లా ఎస్పీ. అడిషనల్ ఎస్పీ స్థాయి నుండి ఎస్సై స్థాయి పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేసిన...**

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

కర్నూలు నంది పత్రిక.... ఈ నెల 16 వ తేదీన కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ భద్రతా ఏర్పాట్ల గురించి బందోబస్తు నిమిత్తం విచ్చేసిన అడిషనల్ ఎస్పీ స్థాయి నుండి ఎస్సై స్థాయి పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడి దిశా నిర్దేశం చేశారు.ఈ సంధర్బంగా సోమవారం కర్నూలు , పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు సమీపంలో పసుపుల రోడ్డు లో ఉన్న %ఖదీ=% కన్వేన్షన్ హాల్ లో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులకు బ్రీఫింగ్ చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ...పార్కింగ్ ప్రదేశాలు, బహిరంగ ప్రదేశం, రూట్ డైవర్షన్స్ గురించి వివరిస్తూ జియో గ్రాఫికల్ మ్యాప్ ను చూపిస్తూ మాట్లాడారు. అడిషనల్ ఎస్పీ స్థాయి నుండి ఎస్సై ర్యాంకు అధికారులు ఆయా సెక్టార్ ఇంచార్జ్ ఐపియస్ ల దగ్గర విధులు నిర్వహించాలన్నారు. బహిరంగ సభ ప్రదేశం దగ్గర 7 గురు ఎస్పీ స్థాయి అధికారులను కేటాయించామన్నారు. ప్రధాన మంత్రి కి భద్రత పరంగా అత్యంత భద్రత ఉంటుందన్నారు. ప్రధాన మంత్రి బహిరంగ సభకు దగ్గరగా ఉన్నప్పుడు గాని, బహిరంగ సభ నుండి వచ్చే,వెళ్లే సమయంలో బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు ఫోటోలు, విడియోలు తీయరాదన్నారు.డిజిపి కంట్రోల్ రూమ్ నుండి సిసి కెమెరాల నిఘా ఉంటుందన్నారు. సుమారు 7,500 మంది పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించామన్నారు. అందరూ బాధ్యతగా పని చేయాలన్నారు.ఎయిర్ పోర్టు దగ్గర , బహిరంగ సభ, పబ్లిక్ గ్యాలరీలు , పార్కింగ్ ప్రాంతాల దగ్గర అప్రమత్తంగా ఉండాలన్నారు.అనుమానితులు కన్పిస్తే వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల నుండి 7 వేల బస్సులలో ప్రజలు బహిరంగ సభకు వస్తారన్నారు.ఇందులో 3 వేల బస్సులు ఆర్ టి సి కి చెందినవి , 4 వేల ప్రవేట్



బస్సులలో ప్రజలు ప్రధానమంత్రి బహిరంగ వస్తారన్నారు. ముఖ్య గమనిక...ప్రధాన మంత్రి పర్యటన ప్రాంతాలలో రేపటి( అక్టోబర్ 14 వతేది) నుండి అక్టోబర్ 16 వ తేది వరకు కర్నూలు సబ్ డివిజన్ లో ప్రకటించామన్నారు.భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసేందుకు గట్టి చర్యలు చేపట్టామన్నారు. డ్రోన్ కెమెరాలను ఎవరూ కూడవినియోగించరాదన్నారు. ఎవరైనా పోలీసుల నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. అందరూ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల నుండి వచ్చిన ట్రైనీ ఐపియస్ లు , అడిషనల్ ఎస్పీలు , డిఎస్పీలు , సిఐలు, ఆర్ ఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# పంచాయతీ గ్రేడింగ్ ల కుదింపు తో కార్యదర్శులకు మేలు

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అనంతపురం(పెనుకొండ) చీఫ్ బ్యూరో అక్టోబర్ 13నంది పత్రిక అనంతపురంఅయిదు గ్రేడ్ల నుంచి నాలుగు గ్రేడ్లగా పంచాయతీల విభజన వల్ల పాలనా సౌలభ్యం కలుగడంతో పాటు కార్యదర్శులకు ఎంతో మేలు కలుగుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ తెలిపారు. ఈ విధానం వల్ల కార్యదర్శులు సకాలంలో పదోన్నతులు పొందే అవకాశం కలుగుతుందన్నారు. జీవితకాలం కార్యదర్శులు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు రుణపడి ఉంటారన్నారు. పంచాయతీ గ్రేడింగ్ లు అయిదు నుంచి నాలుగుకు కుదించడంపై పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తూ పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు మంత్రి సవిత సమక్షంలో పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శుల డిమాండ్ మేరకు పంచాయతీలను 4 గ్రేడ్లగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుదించారన్నారు. దీనివల్ల పాలనా సౌలభ్యం కలుగడంతో పాటు కార్యదర్శులకు సకాలంలో పదోన్నతులు పొందే అవకాశం కలుగుతుందన్నారు. అభివృద్ధిలో, సంక్షేమ జోడు గుర్రాల్లా పేరుపెట్టుస్తున్నారన్నారు.పం చాయతీ ఉద్యోగుల సంక్షేమానికి సిఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. పంచాయతీ గ్రేడింగ్ ల వల్ల కార్యదర్శులకు ఎంతో మేలు కలుగుతుందని, సకాలంలో పదోన్నతులు లభిస్తాయని తెలిపారు. జీవితకాలం కార్యదర్శులు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం మాఫియా రాజ్యమేలుతుంది.





ఎమ్మిగనూరు అక్టోబర్ 13,(నంది పత్రిక) వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం పిలుపు మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ,రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని పార్టీ కార్యాలయం నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బుట్టా శివ నీలకంఠ,ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మరియు శ్రీ బుట్టా ప్రతుల్ మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు కె. ఆర్ మురహరి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలుతున్న ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచెత్తారు. ఎక్కడిక్కడ నకిలీ ఫ్యాక్టరీలు పెట్టి, కల్తీ మందు తయారుచేసి,ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, వారికి అమ్మి అడ్డంగా కోట్ల రూపాయల సంపాదించుకున్న ఒక దారుణమైన మాఫియా కథ ఇటీవలే బటయపడింది.చిత్తూరు జిల్లా ఎక్కడో సరిహద్దు నియోజకవర్గం తంబళ్లపల్లె నియోజకవర్గం,ములకల చెరులో బయటపడ్డ టీడీపీ వాళ్ల కల్తీ ఫ్యాక్టరీ లింకులు తర్వాత బెజవాడలోనూ బయటపడ్డాయి.జరిగిన ఘటలను అన్నింటినీ ఒక చోట పేర్చి చూస్తే.., ఈ మాఫియా ఎంత విస్తారంగా ఉందో మనకు తెలుస్తుంది.కల్తీ మద్యాన్ని ఎలా తయారు చేస్తున్నారు,దానికి ముడిసరుకును ఎలా తెచ్చుకుంటున్నారు,అసలు బాటిళ్ల తరహాలోనే ఈ కల్తీ మందం బాటిళ్లను ఎలా తయారు చేస్తున్నారు,వాటి లేబుళ్లను ఎలా తయారు చేస్తున్నారు,అసలు బాటిళ్లలా ఫెర్ఫెక్ట్ సీళ్లు ఎలా వేస్తున్నారో రాష్ట్రం మొత్తం,దేశం మొత్త చూసింది.కాకలు తీరిన మాఫియా ముఠాలు మాత్రమే ఇలాంటి దందాను చేయగలవు. ఇలాంటి వ్యవహారాల్లో ఆరితేరిన తెగులుగుదేశం పార్టీ మనుషులు అత్యంత పగడ్బందీగా దీన్ని నడుపుతున్నారు. వాళ్లు చేసిన మద్యం అక్రమాలకు సంబంధించి ప్రతి ఆధారం కూడా ఫొటోలు సాక్షిగా, వీడియోల సాక్షిగా బయటపడింది ఇందులో బయటపడ్డ వాళ్లు ఎవరు గత ఎన్నికల్లో టీడీపీ నుంచి తంబళ్లపల్లె ఇన్ఛార్జిగా పోటీచేసిన దాసరపల్లి జయంద్రారెడ్డి,ఆయన బావమరిది గిరిధర్రెడ్డి,మరొక టీడీపీ నాయకుడు కట్టా సరేంద్ర నాయుడు,మరొక వ్యక్తి జనార్దనరావు వీళ్లంతా ఒక ముఠా వీళ్లు నకిలీ మద్యాన్ని తయారు చేయడం,రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న లిక్కర్ షాపులకు సప్లై చేయడం,వాళ్లు అక్కడ అమ్మడం,టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న బెల్టుషాపులకు సప్లై చేయడం ఇదంతా ఒక దందాలా కొనసాగుతోంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు, మునిసిపల్ వైస్ చైర్మన్ లు, ఎంపీపీలు,జడ్పీటీసీలు,కౌన్సిలర్లు,ఎంపీటీసీ లు,సర్పంచులు, నియోజకవర్గపట్టణ,మండల,గ్రామ,కమిటీ సభ్యులు,అనుబంధ విభాగల సభ్యులు,మహిళలు,నాయకులు, కార్యకర్తలలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సవిత



అనంతపురం చీఫ్ బ్యూరో అక్టోబర్ 13 నంది పత్రిక సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రిసవిత సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.పెనుకొండ మండలం గుట్టురు గ్రామానికి జిల్లా రఫిక్ అహ్మద్ కు 2,71,864 వెంకటరెడ్డిపల్లి గ్రామానికి చెందిన డి ఆంజనేయులుకు 41,240, పరిగి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన క్రిష్టప్పకు 1,76,919 రూపాయల చెక్కులను బాధితులకు మంత్రి సవిత అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వైసీపీకి షాక్.. టీడీపీలోకి జంప్..!

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ సమక్షంలో గోనెగండ్ల వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక



ఎమ్మిగనూరు అక్టోబర్ 13,(నంది పత్రిక) ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరారు.ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి,తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సమక్షంలో వైసీపీ మండల ఉపాధ్యక్షులు రమణి కుమారి అనుచరులు దాదాపు 200 మంది టీడీపీలో చేరారు. కూటమి పథకాలకు ఆకర్షతులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు.పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతంకు,సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు.పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారిని సాధరణంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డికి భారీ గజమాలతో సన్మానించారు.ఈకార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక"



తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 13 నంది పత్రికతిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో, ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది,కార్యాలయానికి 175 పిర్యాదులుఅందాయి.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు వెంటనే దిశానిర్దేశాలు జారీ చేశారు.

**ఎస్పీ మాట్లాడుతూ** ప్రతి పోలీసు అధికారులు,సిబ్బంది ప్రజల సమస్యలను గౌరవంగా వినాలి, జవాబుదారీతనంతో పరిష్కరించాలి. ప్రత్యేకంగా వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలి అనీ అన్నారు.అలాగే, జిల్లా కార్యాలయానికి రాలేని ప్రజలు తమ స్థానిక పోలీస్ స్టేషన్, సర్కిల్ లేదా సబ్ డివిజన్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఆ ఫిర్యాదులు కూడా 'మీకోసం %-% ప్రజా సమస్యల పరిష్కార వేదిక' లో భాగంగానే పరిగణించి, సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఫిర్యాదులపై అధికారులు స్పందించి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని, స్పష్టం చేశారు.ఈ రోజు వచ్చిన అన్ని ఫిర్యాదులను సంబంధిత అధికారులకు అప్పగించి, సకాలంలో పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (శాంతి భద్రతలు) రవిమనోహరచారి, మహిళా పోలీస్ స్టేషన్ డీస్పీ శ్రీలత,సీఐలు పాల్గొన్నారు.

## ఏపీకి ప్రత్యేక హెూదా,విభజన హామీలు అమలు చేయని మోడీ పర్యటనను వ్యతిరేకిద్దాం

### ఈ నెల 15న గో బ్యాక్ మోడీ నిరసన: వామపక్షాలు




ఎమ్మిగనూరు అక్టోబర్ 13,(నంది పత్రిక) ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా విభజన హామీలు అమలు చేయని ప్రధానమంత్రి మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ ఈనెల 15న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గో బ్యాక్ మోడీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని సిపిఐ, సిపిఎం,సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) నాయకులు పంపన్న గౌడ్, గోవిందు,రంగన్న,రాజు తెలిపారు. అనంతరం సిపిఎం కార్యాలయంలో గో బ్యాక్ మోడీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మోడీ జీఎస్టీ సుంకాల తగ్గింపు ఘనకార్యం గురించి మాట్లాడేందుకు ఈ నెల 16న కర్నూల్ వస్తున్నారని దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ 16 నెల కాలంలో నాలుగు సార్లు రాష్ట్ర పర్యటనకు వచ్చారని మోడీ పర్యటనలతో రాష్ట్ర ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని వారు తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వెనకబడిన, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన హామీలు అమలు చేయని మోడీ రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదని కాబట్టి గో బ్యాక్ మోడీ అని నినాదంతో వ్యతిరేకిస్తామని వారు తెలిపారు. 2017లో మోడీ 28 శాతం జీఎస్టీ విధించినప్పుడే వామపక్ష పార్టీలు వ్యతిరేకించాయని జీఎస్టీ విధించిన దేశాలు అభివృద్ధి చెందిన దాఖలు లేవని స్పష్టం చేశారు.దేశ ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు విధించే సుంకాలపై హెచ్ వన్ బి వీసా ఫీజుల ప్రకటించినప్పుడు మోడీ ట్రంప్ కు వ్యతిరేకంగా ఒక్క మాటైనా మాటల్లేకపోయారని వారు విమర్శించారు.అందుల హక్కు గా సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం శత విధాల ప్రయత్నం చేస్తుందని విశాఖ ఉక్కు ను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యతిరేకించిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక మోడీకి వత్తాసు పలుకుడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. మోడీ పర్యటన వామపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని పాలకుల వైఫల్యాల్లో ప్రజలందరూ గమనిస్తున్నారని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ,సిపిఎం నాయకులు మద్దిలేటి నాయుడు,రాజీవ్,అబ్దుల్లా,రాజు పాల్గొన్నారు.



## పూడ్చడానికి స్థలం లేకుండా ముళ్ళ కంచ పొదలతో మూసుకుపోయిన హిందూ స్మశాన వాటిక



సిరివెళ్ల (నంది పత్రిక) సిరివెళ్ల మండల కేంద్రంలోని సిరివెళ్ల గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారి పక్కన ఉన్నహిందూ స్మశాన వాటిక ముళ్లకంచ పొదలతో ఆవరించిపోయింది స్మశాన వాటికలోకి వెళ్లడానికి పూడ్చడానికి స్థలం లేకచాలాఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముళ్లకంచ పొదలను అధికారులు కానీ గ్రామ పెద్దలు గాని స్పందించి ముళ్ళ కంచ పొదలను తొలగించాలని సిరివెళ్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## కార్తీక మాసంలో దేవాలయాలు శోభాయమానంగా ఉండేలా సిద్ధం చేయాలి..

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 13 నంది పత్రిక సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం అనంతరం దేవాదయ శాఖ, మున్సిపల్, మెడికల్, పంచాయతీ, మత్స్య శాఖ అధికారులతో కార్తీక మాసం ఏర్పాట్లపై సమీక్షిస్తూ, అక్టోబర్ 22 నుండి ప్రారంభం కానున్నదన్నారు. హిందువులు పరమ పవిత్రమైన మాసంగా భావించే కార్తీక మాసంలో భక్తులకు ఏ విధమైన ఇబ్బంది లేని విధంగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. రంగులు వేయడం, చిన్న చిన్న మరమ్మత్తులు చేయించడం, రంగురంగు దీపాలతో అలంకరించడం, క్యూ లైన్ లు ఏర్పాటు వంటివి చేయాలని సూచించారు. గునుపూడి సోమేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే రహదారి మరమత్తులను వెంటనే చేపట్టాలని భీమవరం మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే కార్తీక మాసంలో సముద్ర స్థానాలను ఆచరించడం కూడా జరుగుతుందని, పేరుపాలెం బీచ్ లో ఇందుకు తగిన ఏర్పాట్లను చేయాలని సూచించారు. బారికేటింగ్ ఏర్పాటు, సీసీటీవీలు, తాత్కాలిక మరుగుదొడ్లు, స్త్రీలు బట్టలు మార్చుకునే గదులు, స్విమ్మర్స్, మెడికల్ క్యాంపులు, పారిశుద్ధ్యం ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బీచ్ లో స్నానం ఆచరించే వారికి ప్రమాదాలు జరగకుండా నిరంతరం నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, హెచ్చరిక బోర్డులను కూడా పెట్టాలని సూచించారు. సమావేశంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి, డిపిఓ, డిఎంహెచ్వో, భీమవరం మున్సిపాలిటీ మేనేజర్, మత్స్య శాఖ ఏడి, పాల్గొన్నారు.



## కర్నూల్ జిల్లాలో ప్రధాని మోడీ సభలను బ్రాహ్మణ బంధువులువిజయవంతం చేయండి....

### బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులుకె. పి. వి. సుబ్బారావు....

ఆళ్లగడ ప్రతినిధి,అక్టోబర్ 13 నంది పత్రిక, కర్నూల్ జిల్లాలో ప్రధాని నరేంద్ర మోడీ సభను ఉమ్మడి కర్నూల్ జిల్లా బ్రాహ్మణ బ్రాహ్మణులు విజయ వంతం చేయండి అని బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి.వి. సుబ్బారావు పిలుపునిచ్చారు.ఆయన సోమవారం నాడు ఆళ్లగడ్డ లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ,ఈ నెల 16 న కర్నూల్ జిల్లాకు ప్రధాని మోడీ వస్తున్నందున ఏర్పాటు చేసిన సభలో ఉమ్మడి కర్నూల్ జిల్లాలోని బ్రాహ్మణ బంధువులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు..



# ప్రజా సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించండి





## పిజిఆర్ఎస్ కు 188 దరఖాస్తులు
## జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్

నంద్యాల, నంది పత్రిక జిల్లా బ్యూరో, అక్టోబర్ 13: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంతృప్తి స్థాయిలో వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా సంతృప్త స్థాయిలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును జవాబుదారీతనంతో పరిష్కరించాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీలతోపాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి అర్జీలు క్లియర్ చేయాలన్నారు.

ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దిష్ట కాల పరిమితిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా, డోన్ మండలం, డోన్ గ్రామానికి చెందిన రమీజా నాకు ముగ్గురు పిల్లలు.. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనుచున్నారు. తల్లికి వందనం పథకం కింద నా అకౌంట్ కు డబ్బులు జమ కాలేదు దయచేసి నాకు తల్లికి వందనం పథకం వర్తింపజేయాలని డిఆర్ఓ కు అర్జీ సమర్పించారు. నంద్యాల మండలం, కందికాయపల్లి గ్రామానికి చెందిన పి .వెంకటసుబ్బయ్య తనకు ముగ్గురు కుమారులు ఉన్నారు ముగ్గురికి వివాహం అయింది. వీరిని రేషన్ కార్డు నుంచి డిలైట్ చేసి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయదరని డిఆర్ఓ కు అర్జీ సమర్పించారు. నంద్యాల మండలం, అయ్యలూరు గ్రామానికి చెందిన ఎల్ బాల పోలయ్య, హౌసింగ్ పథకం కింద ఇల్లు మంజూరు అయిందని ఇంటి నిర్మాణానికి సంబంధించి బిల్లులు మంజూరు కాలేదని డిఆర్ఓకు అర్జీ సమర్పించారు. రుద్రవరం మండలం, పెద్దకంబలూరు గ్రామానికి చెందిన కె .నారాయణరెడ్డి తనకు రేషన్ కార్డు మంజూరు చేయాలని డి ఆర్ ఓ కు అర్జీ సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో 188 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవెన్యూ అధికారికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాటుపడాలి

**-ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలి**

**- మండల విద్యాశాఖ అధికారి నాగరాజు, ఇనాయాతుల్లా**



కొత్తపల్లి - నంది పత్రిక : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని మండల విద్యాధికారి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారులు నాగరాజు, ఇనాయతుల్లాలు సూచించారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నూతన ఉపాధ్యాయులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేదుకు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీలో కొత్తపల్లి మండలానికి 37 మంది నూతన ఉపాధ్యాయులు వచ్చారన్నారు. అందులో 28 ఎస్జీటీ టీచర్లు, 9 మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు వచ్చారన్నారు. 9 మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల్లో 5 మంది వ్యాయామ ఉపాధ్యాయులుగా కూడా విధుల్లో చేరేందుకు వచ్చారన్నారు. వీరికి పాఠశాలల్లో పిల్లల పట్ల ఎలా నడుచుకోవాలన్న విధి విధానాలు వివరించామన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా పనిచేసే పిల్లలకు చదువు నేర్పించాలన్నారు. పిల్లల మనస్తత్వాను గుర్తెరిగి అనుకూలంగా విద్యాబోధన చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలు ఎక్కువ సంఖ్యలో చేరేవిధంగా ప్రత్యేక కృషిచేయాలని చెప్పారు. అనంతరం ఆయా గ్రామాల్లో కేటాయించిన పాఠశాలలో ఎఉపాధ్యాయులు బాధ్యతలు తీసుకోనేందుకు అనుమతి పత్రాలు ఇవ్వడం జరిగింది.

# ఉపాధ్యాయుని సన్మానం



కొత్తపల్లి - నంది పత్రిక : విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుని సేవలు మరువలేనివని పాఠశాల చైర్మన్ వెల్లుల ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో ఎన్సీకాలనీలోని ఎంపీపీ స్పెషల్ పాఠశాల నందు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడిని కాలనీవాసులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ కాలనీలోని పాఠశాలకు ఉపాధ్యాయుడిగా కొన్ని సంవత్సరాలుగా నరేష్ అనే ఉపాధ్యాయుడు విద్యను బోధిస్తున్నాడన్నారు. పాఠశాలకు వచ్చినప్పటి నుంచి నేటి వరకు ప్రత్యేక దృష్టితో పిల్లలకు చదువు నేర్పించేవాడన్నారు. నరేష్ ఉపాధ్యాయుడు వచ్చాక మా కాలనీ లోని పిల్లలు చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలలకు పంపించడం జరిగిందన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు నరేష్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అన్నారు. తాను బదిలీపై వెళ్లడం బాధగా ఉందని మళ్లీ బదిలీలు జరుగుతే ఇదే పాఠశాలకు వస్తానన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయురాలికి శాలువలు పూలమాలలు వేసి సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో కాలనీవాసులు శీలం జయన్న ,తిరుపాటి జగదీష్, మరియదాసు, సునీల్, మధు, దాసు, రాజమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన కోటపాడు టిడిపి నేతలు



సిరివెళ్ల(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం లబ్ధిదారులకు టిడిపి నేతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శకుంతలమ్మ మాట్లాడుతూ ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు కోటపాడు గ్రామ ప్రజలకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని శకుంతలమ్మ తెలిపారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు అందుతాయి అని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్మార్ట్ రేషన్ కార్డులను స్కాన్ చేసిన తర్వాత లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో, శకుంతలమ్మ, సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ సురేష్ , పంచాయతీ సెక్రెటరీ మనోహర్, వీఆర్వో, తలారి పుల్లయ్య, మహిళా పోలీస్ ఆదిలక్ష్మి, టిడిపి నాయకులు బునిరెడ్డి,సుబ్బారాయు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎ కోట్లను కలిసిన టిడిపి మండల కన్వీనర్



బేతంచెర్ల అక్టోబర్ 13 ( నందిపత్రిక ). తెలుగుదేశం పార్టీ బేతంచర్ల మండల కన్వీనర్గా నూతనంగా నియమితులైన ఉన్నం ఎల్ల నాగయ్య, బేతంచెర్ల మండల టిడిపి నాయకులతో కలిసి సోమవారం నాడు, డోన్ ఎంఎల్ ఎ క్యాంపు కార్యాలయంలో, ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు డోన్ మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య మాట్లాడుతూ, తమ నియామకంపైఎంఎల్ఎ కృతజ్ఞతలు తెలిపారు..

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రాధాకృష్ణ గవాయి పై దాడి చేసిన లాయర్ను వెంటనే కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలి:

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ**

కర్నూలు నంది పత్రిక...... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు బి ఆర్ గవాయి పై చెప్పుతో జరిగిన దాడిని ఖండిస్తూ కర్నూలు జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన ధర్నా చేపట్టారు ఈ ధర్నాకు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఎస్ సుభాష్ చంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ అధ్యక్షత వహించారు ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జీలు పులికంట్ల గోపి మాదిగ,డుమ్మ వెంకటేశ్వర్లు మాదిగ, పాల్గొని వారు మాట్లాడుతూ ఈనెల అక్టోబర్ 7న డిల్లీ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో లాయర్ రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డారు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైందని ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసిందని దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసిందని అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండిస్తున్నారని దళితుడైన బి.ఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారని వారన్నారు దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి అని అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జితో విచారణ చేపట్టాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు ఆనంద్ మాదిగ,మాదిగ కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిపోగు విజయ్ మాదిగ, ఎంఆర్పిఎఫ్ ఉమ్మడి జిల్లాలో ఇన్చార్జి జిని సుబ్బరాయుడు మాదిగ,ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ మైఖేల్ విజయ్ కుమార్ విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆనంద్ చైతన్య మాదిగ, బండారి హనుమంతు మాదిగ, కాశపోగు సూరి మాదిగ, రవి మాదిగ మనోజ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మన్న, బండారి గిడ్డయ్యమాదిగ, బీమా మాదిగ, బండారి గిడ్డయ్య మాదిగ, నాగరాజు మాదిగ, మహదేవ్ మాదిగ కప్పట్రాళ్ల లక్ష్మన్న మాదిగ,గుండమయ్య మాదిగ,ఎంఎస్పీ టౌన్ అధ్యక్షులు పాముల కుమార్ మాదిగ, రమేష్ మాదిగ,బాలన్న మాదిగ, స్టాలిన్ మాదిగ, విహెచ్పిఎస్ నాయకులుబోయ సోమన్న, సావిత్రమ్మ నాగ శేషమ్మ, జయమ్మ,గోపాల్ జిల్లాలో నుండి అన్ని నియోజకవర్గాలు మరియు మండల అధ్యక్షులు నాయకులు మరియు ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## స్టేట్ లెవెల్ మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీల్లో 1 గోల్డ్,2 సిల్వర్,1 కాంస్యము సాధించిన కె. యం.సి అనస్థీషియా డా. చందనా రాజారామ్"..



కర్నూలు నంది పత్రిక.... మాస్టర్స్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఇటీవల గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో కర్నూల్ మెడికల్ కాలేజ్ అనస్తీషియా విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. చందన రాజారాం స్విమ్మింగ్ లో ఫ్రీ స్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్ యందు ఒక గోల్డ్ మెడల్ రెండు సిల్వర్ మెడల్స్ ఒక కాంస్యం సాధించడం పట్ల విడిఎంత ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ హర్షం వ్యక్తం చేశారు. కేఎంసీ విద్యార్థులు ఉపాధ్యాయులు జాతీయ రాష్ట్రస్థాయిలో వైద్య విద్యలో ప్రతిభ కనబరచడమే కాకుండా లోనే కాకుండా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తుండడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ చేతుల మీదుగా డాక్టర్ చందన రాజారామ్ మెడల్స్ స్వీకరించడం జరిగింది.

## సౌత్ జోన్ కాన్ఫరెన్స్ లో కె.యం.సి ఈ.ఎన్.టీ పి.జి విద్యార్థుల ప్రతిభ......



కర్నూలు నంది పత్రిక....... ఈ.ఎన్.టీ విభాగపు అసోసియేషన్ ఆఫ్ ఓటోలారింగోలజిస్ట్ ఆఫ్ ఇండియా, (%%×%) ఆధ్వర్యం లో ఇటీవల విజయవాడలో నిర్వహించిన సౌత్ జోన్ స్థాయి సదస్సు యందు కర్నూల్ మెడికల్ కాలేజ్ యందు చదువుతున్న ఈ.ఎన్.టీ విభాగపు పీజీ తృతీయ సం. విద్యార్థిని డా. దివ్య నాగేశ్వరి క్విజ్ విభాగం లో గోల్డ్ మెడల్, టెంపోరల్ బోన్ డిసెక్షన్ యందు డా . షేక్ షాజియా జబీన్ సిల్వర్ మెడల్ సాధించడం పట్ల అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే.చిట్టి నరసమ్మ సదరు విద్యార్థులను మరియు ఈ.ఎన్.టీ విభాగపు ఇన్చార్జి అధిపతి డా. హరికృష్ణ ను వారి విభాగపు వైద్యులను అభినందించారు. ప్రిన్సిపల్ వి కలిసిన వారిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లింగన్న ఎస్సార్ డా. ప్రేమ్ షరాన్, పి.జి లు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి..!
## జాయింట్ కలెక్టర్ అధితి సింగ్



వైయస్సార్ కడప జిల్లా,చీఫ్ బ్యూరో అక్టోబర్ 13:నంది పత్రిక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీల బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు.. చక్రాయిపేట మండలం కుప్పం తాండకు చెందిన ఉపేంద్ర నాయక్ దాదాపు 300 మంది గిరిజనులు ఈ తాండలో నివసిస్తున్నామని మా గ్రామం నందు నెట్వర్క్ సరిగా పని చేయడం లేదని సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం అర్జీని సమర్పించారు. కడప బాలాజీ నగర్ కు చెందిన నరసింహారావు ఎం ఓ సి కొరకు అర్జీ సమర్పించానని, త్వరితగతిన ఎన్ఓసి ఇప్పించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. వేంపల్లి మండలం దూపాడు గ్రామానికి చెందిన పార్వతి తమ వ్యవసాయ భూమిని సర్వే చేయించి ఆన్లైన్ ఎక్కించాలని కోరుతూ అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హృదయ శ్వాస పునరుద్ధరణ "సి.పి.ఆర్ తో ప్రాణాలను కాపాడవచ్చు"..

**"కె.యం.సి అనస్థీషియా విభాగం ఆధ్వర్యంలో సి.పి.ఆర్ అవేర్నెస్ వీక్"...**

కర్నూలు నంది పత్రిక...... కర్నూలు మెడికల్ కాలేజ్ యందు నేషనల్ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్ట్ అయిన "సి.పి.ఆర్ అవగాహన వారోత్సవాలు13 -17 " కార్యక్రమం అనస్థీషియా విభాగం విభాగాధిపతి డాక్టర్ విశాల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ డీఎంఈ %ం% ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో హృదయ శ్వాస పునరుద్ధరణ ద్వారా ప్రాణాలను కాపాడవచ్చునని సమాజంలో విస్తృతంగా దీనిపై అవగాహన అవసరమని ఆమె అన్నారు. అత్యవసర పరిస్థితి ఎవరికైనా రావచ్చని సిపిఆర్ పై అవగాహన ఉంటే సాధారణ పౌరులు కూడా సిపిఆర్ చేసి పౌరుల ప్రాణాలు కాపాడవచ్చు అని తెలిపారు. ప్రాణాలను కాపాడే అతి ముఖ్యమైన సిపిఆర్ ప్రాముఖ్యతను గుర్తిస్తున్నానని దాని నేర్చుకుంటానని తోటి వ్యక్తులకు అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు సహాయపడతానని అందరికీ అవగాహన కలిగించడానికి సహాయపడతానని అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా నిలబడే సమాజ నిర్మాణానికి సహకరిస్తానని బాధ్యత తీసుకుంటానని తెలిపే ప్రతిజ్ఞను అనస్థీషియా విభాగపు ప్రొఫెసర్ డాక్టర్ రామ్ శివ నాయక్ విద్యార్థులు ఉపాధ్యాయులచే చేయించడం జరిగింది. అసోసియేట్ డాక్టర్ మంజూష విద్యార్థులకు సిపిఆర్ గురించి అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనస్థీషియా విభాగపు అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా కోర్ట్‌ల పేరుతో గోల్మాల్

## విచారణ జరపాలని విద్యార్థి సంఘాల డిమాండ్



**డోన్, అక్టోబర్ 13.** డోన్ జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్‌లో క్రీడా మైదానాల (కోర్ట్‌ల) నిర్మాణానికి మంజూరు చేసిన నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంపై విద్యార్థి సంఘాల ప్రతినిధులు డోన్ డివిజనల్ రెవెన్యూ ఆఫీసర్ ( డి ఆర్ %శీ%) గారికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకోట విజయ భాస్కర్, ఎంఎస్ఎఫ్ నాయకుడు శివన్న, ఏబీవీపీ మాజీ జిల్లా కన్వీనర్ రవిశేఖర్ మాట్లాడుతూ ు "ప్రతి క్రీడా కోర్ట్‌కి సుమారు రూ.1.30 లక్షలు మంజూరు అయ్యాయి. కానీ కబడ్డీ, కోకో, లాంగ్‌జంప్ కోర్ట్‌లను పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మరికొందరు వ్యక్తులు నాణ్యతలేని పనులు చేసి, పాత కోర్ట్‌లపై కేవలం మట్టిని వేసి కొత్త కోర్ట్‌లుగా చూపించారు. కేవలం రూ.30 నుండి 40 వేల ఖర్చుతోనే ఈ పనులు ముగించి మిగతా నిధులను గోల్మాల్ చేశారని" ఆరోపించారు. వారు కొనసాగిస్తూ, "ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం క్రీడా సదుపాయాలపై భారీగా ఖర్చు చేస్తోంది. కానీ కొందరు బాధ్యులు ఈ నిధులను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుతున్నారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి నాణ్యమైన క్రీడా కోర్ట్‌లను ఏర్పాటు చేయాలి. లేని పక్షంలో ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తాం" అని హెచ్చరించారు.

# బైక్ డివైడర్ను ఢీకొట్టి వ్యక్తిమృతి

**ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 13, నంది పత్రిక** ఆళ్లగడ్డ మండల పరిధిలోని చింతకొమ్మలదిన్నె సమీపంలో నేషనల్ హైవేపై సోమవారం ఆళ్లగడ్డ నుండి చాగలమర్రి వైపు బైకుపై వెళ్తున్న వ్యక్తి అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టడంతో అక్కడక్కడ మృతి చెందాడు. మృతుడు గాదెగూడూరు గ్రామానికి చెందిన జయచంద్రారెడ్డి గా గుర్తించారు. సీఐ మురళీధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ రూరల్ఎస్సై వరప్రసాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి అనంతరం మృతదేహాన్ని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు.



# కొత్త ఉపాధ్యాయుల రాకతో విద్యారంగానికి నూతన ఉత్సాహం




**ప్యాపిలి, అక్టోబర్ 13 :** డీఎస్సీ 2025 ద్వారా ప్యాపిలి మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు నియమితులయ్యారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు మొత్తం 87 మందిలో 51 మంది కొత్త ఉపాధ్యాయులు వచ్చారు. అదేవిధంగా మండలంలోని 12 ఉన్నత పాఠశాలల్లో హిందీ విభాగంలో 5 మంది, గణితం విభాగంలో ఒకరు, ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో 6 మంది, సోషల్ విభాగంలో 5 మంది ఉపాధ్యాయులు బాధ్యతలు స్వీకరించారు. వీరందరూ మండల విద్యాధికారి కార్యాలయంలో హాజరై తమ తమ పాఠశాలలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మహేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర నాయక్ లు మాట్లాడుతూ "విద్యారంగ అభివృద్ధి మన అందరి బాధ్యత " అని ప్యాపిలి మండలాన్ని విద్యాపరంగా జిల్లాలో మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలి" అని ఉపాధ్యాయులను ఉద్దేశించి అన్నారు. కార్యక్రమంలో సిఆర్పీలు రామాంజనేయులు, రాంబాబు, నవీన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురండి

## యూటీఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్



**ప్యాపిలి, అక్టోబర్ 13** మెగా డీఎస్సీ 2025 ద్వారా నియమితులైన 51 మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ప్యాపిలి మండల విద్యావనరుల కేంద్రంలో యూటీఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో యూటీఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ, దశాబ్దాలుగా యూటీఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఉపాధ్యాయులకు ఏపీజీఎల్ ఐ, పి ఎఫ్,పి ఆర్ ఏ ఎన్, సి ఎఫ్ ఏమ్ ఎస్ ఐడి, మెడికల్ రీయింబర్స్మెంట్, హెల్త్ కార్డ్, ఇన్‌కమ్ టాక్స్, ఈ%-%ఫైలింగ్ వంటి సేవలను ఉచితంగా అందించి, అనేక సమస్యలను పరిష్కరించిందని తెలిపారు.అనంతరం నూతనంగా ఉపాధ్యాయ కొలువులు స్వీకరించిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలకు వచ్చే పేద పిల్లలకు న్యాయం చేయాలని, అంకితభావంతో, సమయపాలనతో పని చేస్తేనే మండలానికి మంచి పేరు వస్తుందని, విద్యా పరంగా ప్యాపిలి మండలం జిల్లాలో మొదటి స్థానంలో నిలవాలి" అని ఉపాధ్యాయులను ఆయన సూచించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ ప్యాపలి మండల అధ్యక్షులు రమేష్ నాయుడు, నాయకులు మహబూబ్ బాషా, నరసింహయ్య, షేక్షావలి పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువులను ప్రజలు విరివిరిగా వినియోగించాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 13, నంది పత్రిక**జీఎస్టీ అవగాహన ప్రచారంలో భాగంగా స్వదేశీ వస్తువులను ప్రజలు విరివిగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారులి సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో వాణిజ్య పనుల శాఖ ఆధ్వర్యంలో మూడవ వారం చివరి రోజున ఏర్పాటుచేసిన చేనేత వస్త్రాలు, ఎం ఎస్ ఎం ఈ ఉత్పత్తులు, ఆర్గానిక్ ఉత్పత్తులు, ఎస్ హెచ్ జి మహిళల ఉత్పత్తుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా తిలకించారు. ఈ సందర్భంగా చేనేత వస్త్రాలు, చెక్కతో తయారు చేసిన హస్తకళల ఉత్పత్తులు, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, పచ్చళ్ళు, పూతరేకులు, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తుల తయారీదారులతో మాట్లాడుతూ తయారు చేసే విధానమును మరియు చేయటానికి ఎన్ని రోజులు పడుతుంది, ఎంత ఖర్చు అవుతుంది, ఎంతకు అమ్మితే గిట్టుబాటు అవుతుంది అని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. శివ పార్వతి, వరలక్ష్మి ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులు తయారుచేసిన పచ్చళ్ళు, వివిధ రకాల పూతరేకులు పరిశీలించి రుచి చూశారు. బీట్ రూట్, క్యారెట్, పాలకూర, మునగాకు, మషాళ, పొన్నగంటి కూర తదితర పదార్థాలతో బెల్లం లేదా కలకండ వినియోగించి పూతరేకులను తయారుచేసి విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 పై పలు వస్తువులపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి వస్తువుపై తగ్గిన జీఎస్టి రేట్ల గురించి వినియోగదారులకు తెలిసేలా డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సామాన్యులలో కొనుగోలు సామర్థ్యం పెంచాలని లక్ష్యంతో సామాన్య ప్రజలందరికీ ధరలు అందుబాటులో ఉంచేందుకు జీఎస్టీ 2.0ను అమలులోకి తీసుకు వచ్చిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు గృహ అవసరాలకు సంబంధించిన వస్తువులను కొనుగోలు చేస్తూనే ఉంటారన్నారు. కొన్ని పథకాలు అర్హులకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని కానీ ఈ జీఎస్టీ 2.0 ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. గత మూడు వారాలుగా పట్టణాలు, గ్రామాల్లో జీఎస్టి తగ్గింపు పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వస్తువులు కొనుగోలు చేసే సమయంలో ప్రశ్నించేతత్వం వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 వచ్చే లాభాన్ని చివరి వ్యక్తి వరకు తీసుకువెళ్లినట్లయితే మనం ఘన విజయం సాధించినట్లే అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కె.పి శైలజ, జిల్లా హ్యాండ్లూమ్స్ అధికారి ఏ.అప్పారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డి ఆర్ డి ఎ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మనోజ్ వుడ్ వర్క్, కె.ఇల్లిందలపర్రు చింతపర్రు సొసైటీ చేనేత వస్త్రాలు, మంచిలి శ్రీ పద్మ పూతరేకులు, కొమరవరం శ్రీ దుర్గా పచ్చళ్ళు తయారీదారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం - ఎంపీడీవో మేరీ



**కొత్తపల్లి - నంది పత్రిక :** ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీడీవో మేరీ టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న మండల పరిషత్ కార్యాలయము నందు వెలుగు, ఎన్ఆర్ఈజీఎస్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ప్రధాని పర్యటనపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి అధికారి ప్రధాని పర్యటన విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి శాఖ పరిధి అధికారులకు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చి ప్రధాని పర్యటన విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాగంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ మాజీ మండల కన్వీనర్ నారపు రెడ్డి వెలుగు ఏపిఎం పుల్లయ్య మండల వ్యవసాయ అధికారి అమీరున్నీసా బేగం పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బద్వేల్‌లో నకిలీ ఎన్ బ్రాండ్ మద్యం వ్యతిరేక నిరసన ు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ






**బద్వేల్, అక్టోబర్ 13 (నంది పత్రిక):** బద్వేల్ పట్టణంలో నకిలీ ఎన్ బ్రాండ్ కల్తీ మద్యం వల్ల ప్రజల ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విశాలమైన నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ నాయకత్వం వహించారు. మహిళా నాయకులు, పార్టీ నేతలు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వ మద్యం విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.ఈ నిరసన ర్యాలీ సిద్ధవటం రోడ్డు ఎన్జీవో కాలనీ వైఎస్ఆర్ విగ్రహం వద్ద ప్రారంభమై, ఎక్సైజ్ కార్యాలయం వరకు ఉత్సాహంగా కొనసాగింది. అనంతరం ఎక్సైజ్ అధికారులకు ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధమ్మ వినతిపత్రం అందజేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నకిలీ ఎన్ బ్రాండ్ మద్యం సీసాలను పగలగొట్టి పార్టీ మహిళా విభాగం, కార్యకర్తలు నిరసన తెలిపారు. "కల్తీ మద్యం అరికట్టాలి", "నారా వారి సారా అరికట్టాలి", "కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్" అంటూ నినాదాలతో కార్యాలయం పరిసరాలు మార్మోగాయి. కల్తీ మద్యం తయారీ, పంపిణీలో పాలుపంచుకున్న కూటమి ప్రభుత్వ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.మీడియాతో మాట్లాడిన సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ మాట్లాడుతూ ు ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి చంద్రబాబు నాయుడు మద్యం బ్రాండ్ అంబాసిడర్‌లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నకిలీ లిక్కర్ వ్యవహారంలో కూడా రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా మార్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ధ్వజమెత్తారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో టీడీపీ నాయకులే నకిలీ మద్యం తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి సరఫరా చేసిన ఘటన, ఈ అక్రమాలకు సాక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, లిక్కర్ సిండికేట్లు, బెల్టు షాపులు, అక్రమ మద్యం తయారీదారుల ద్వారా పెద్ద ఎత్తున అక్రమ సంపాదన జరుగుతోందని, వీటిని టీడీపీ నాయకులే నడిపిస్తున్నారని ఆరోపించారు. వారు ఇంకా పేర్కొంటూ ు ప్రభుత్వ మద్యం షాపులను ఉద్దేశపూర్వకంగా తొలగించి, వాటి స్థానంలో టీడీపీ సిండికేట్లకు అనుమతులు ఇచ్చారని, ఇప్పుడు బెల్టు షాపులు, పర్మిట్ రూములు, అక్రమ మద్యం వ్యాపారాలు అన్నీ టీడీపీ నాయకుల ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. వారు తయారు చేసిన కల్తీ మద్యం సీసాలను తమ షాపుల ద్వారా విక్రయించి, దానివల్ల వచ్చిన డబ్బును పంచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతి మూడు బాటిళ్లలో ఒకటి నకిలీ మద్యం అని వార్తలు రావడం భయానకమని అన్నారు. ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పేర్కొంటూ ు లిక్కర్ వ్యవహారంలో కూటమి ప్రభుత్వ వ్యవస్థీకృత నేరాల కారణంగా ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, అదే సమయంలో ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయం దోచుకుంటున్నారని అన్నారు. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఐదు నెలల్లో ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా వచ్చిన ఎక్సైజ్ ఆదాయం రూ. 6,782.21 కోట్లు కాగా, 2025%-%26లో అదే కాలంలో రూ. 6,992.77 కోట్లకే పరిమితమైందని, కేవలం 3.10 శాతం వృద్ధి మాత్రమే నమోదు కావడం దీనికి నిదర్శనమని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం ఘటనలు ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలు, ఇప్పుడు రాయలసీమలో కూడా పెరుగుతున్నాయని, అయితే విచారణలు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. ఈ అక్రమాల వెనుక ఉన్న వారు టీడీపీ బినామీలేనని ఆరోపించారు. ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం ఏ విధంగానూ సమర్థనీయం కాదని గోవిందరెడ్డి, సుధమ్మ స్పష్టం చేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున వారు కొన్ని ముఖ్యమైన డిమాండ్లు ఉంచారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని వైన్‌షాపులు, బార్‌లు, బెల్టు షాపులు, పర్మిట్ రూముల్లో ఎక్సైజ్ శాఖ విస్తృత తనిఖీలు చేపట్టాలని, ఇందులో ఎంత పెద్దవారు ఉన్నా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు జరగాలనీ, నకిలీ మద్యం వల్ల మరణించిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందించాలనీ కోరారు. వైన్ షాపుల కేటాయింపులో జరిగిన అక్రమాలను గుర్తించి, అనర్హులను తొలగించాలని, మద్యం షాపులను మళ్లీ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే నిర్వహించాలనీ సూచించారు. అలాగే మద్యం విక్రయ వేళలను తగ్గించి, బడి, గుడి, ప్రజా ప్రదేశాల సమీపంలో ఉన్న బార్‌లు, వైన్ షాపులు, లిక్కర్ దుకాణాలను రద్దు చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. చివరగా ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు జిల్లా మరియు నియోజకవర్గం అనుబంధ విభాగాల మహిళా నాయకులు, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, ఏడు మండలాల పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు మరియు జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 3 దశబ్దాలు గా పూజలు అందుకోని శివాలయం ఒక పిలుపుతో పునర్ వైభవం



**పోరుమామిళ్ల అక్టోబర్ 13 (నంది పత్రిక):** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల పట్టణం బలిజ కోట వీధిలో దాదాపు 8వ శతాబ్దపు ప్రసిద్ధిగాంచిన పడమర ముఖం కలిగిన శివాలయం 30 సంవత్సరాలుగా నిరాధారంగా పూజలు అందుకోకుండా దీనా వ్యవస్థలో ఉంది. శివాలయ ప్రాంగణం చుట్టూ చెట్లతో జంతువులు మూత్రంతో శిథిలావస్థకు చేరుతుంది . గత 5 రోజుల క్రితం గుడి యొక్క పరిస్థితి చూసి తటుకోలేక పోరుమామిళ్ల లవర్ సోషల్ మీడియా పేజీలో వీడియోనీ అప్‌లోడ్ చేయడం జరిగింది .ఆ వీడియో యు ఆర్ ఎ ఫోటో లైఫ్ యుగంధర్ వరకు చేరడంతో సమాచారాన్నిసేకరించి ఒక వీడియో ద్వారా పిలుపునివ్వడం జరిగింది దానికి స్పందించిన ప్రజలు పోరుమామిళ్ల గ్రామస్థులు చుట్టుపక్కల ప్రాంతాల వారు . చిన్నపిల్లల నుంచి స్త్రీ పురుషుల . మరియు పోరుమామిళ్ల ప్రజల సహకారంతో పురాతన ఆలయానికి పునర్ వైభవం తీసుకురావడం జరిగింది. మన పోరుమామిళ్ల యువత బృందం . పోరుమామిళ్ల సర్పంచ్ గారు మరియు విశ్వహిందూ పరిషత్తు ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ బృందం అందరూ కలుసుకొని ఈ గుడిని పునర్ వైభవం తెచ్చినందుకు పేరుపేరునా గ్రామ ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు.



# 23 న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**బనగానపల్లె అక్టోబర్ 13నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బనగానపల్లె లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణము నందు అక్టోబర్ 23న జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ లలిత, జిల్లా నైపుణ్యాభివృద్ధి సిబ్బంది సోమవారం జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ జాబ్ మేళాకు 10ప్రైవేటు కంపెనీలు ,హ్యాపీ మైండ్స్ ఇన్ఫర పీవీటి ఎల్టిడి, టైటన్ పీవీటి లిమిటెడ్,యు ఐ ఎన్ డివో ఏం ఐ ఏం,టాటా ఎలక్ట్రానిక్ మణ్యుఫ్యాక్చరింగ్ పీవీటీ లిమిటెడ్, హేటరో ల్యాబ్,ఎస్బి ఐ లైఫ్,యంగ్ ఇండియా,పుస్కాల ఆగ్రో టెక్ ల్టీడ్, డైకిన్ ఇండియా పీవీటీ ల్టీడ్,మరియు జీర్ ఇంస్ట్రాచెం పీవీటీ ల్టీడ్ చెందిన ప్రతినిధులు పాల్గొంటారని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనుటకు పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బి.టెక్,బి/డి/ఎం.ఫార్మసీ మరియు పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు. కావున జిల్లా లోని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగము చేసుకో గలరని తెలియ జేశారు.




వీటికి సంబంధించిన ఇతర వివరముల కొరకు ,8688651650,9705998056 నెంబర్లకు లేదా నైపుణ్యం.ఏపీ.జి వో వి.ఇన్ సంప్రదించాలని తెలిపారు.

# రాష్ట్రంలో నకిలీ మద్యంతో 400 మరణాలు





## నకిలీ మద్యం పై వైసీపీ నిరసన

**బనగానపల్లె అక్టోబర్ 13 నంది పత్రిక** కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత విచ్చలవిడిగా తీసుకువచ్చిన నకిలీ మద్యం వల్ల ఇప్పటివరకు రాష్ట్రంలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని ఈ మరణాలకు నకిలీ మద్యమే ప్రధాన కారణమని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ర హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.. బనగానపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి సూచన మేరకు కూటమి ప్రభుత్వ హయాంలో వచ్చిన నకిలీ మద్యానికి నిరసనగా సోమవారము వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ర హర్షవర్ధన్ రెడ్డి ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు నిరసనను తెలిపారు.ఈ నిరసన ప్రధాన రహదారి నుండి బనగానపల్లె ఎక్సైజ్ కార్యాలయం వరకు సాగింది కార్యాలయం ముందు మద్యాన్ని కింద పోసి తగలబెట్టారు. అనంతరము ఎక్సైజ్ సీఐ సతీష్ కు వినతి పత్రం అందజేశారు.ఈ నిరసన కార్యక్రమం లో జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి బనగానపల్లె మండల జడ్పిటిసి సభ్యురాలు సుబ్బలక్ష్మమ్మ, మండల పరిషత్ అధ్యక్షురాలు మానసవీణ, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి, బనగానపల్లె మండలం వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు సన్నల జనార్దన్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం,భాను ముక్కల సహకార పరపతి సంఘం మాజీ అధ్యక్షుడు నీలి శ్రీనివాసులు,జిల్లెళ్ళ శంకర్ రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, ఈశ్వర్ నాయక్,కైప ప్రతాప్ రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి రెడ్డి, అన్నవరం పార్థసారధి రెడ్డి, మోహన్ బాబు, వార్డ్ మెంబర్ సూరి, సోషల్ మీడియా సూరి, చౌడయ్య, శంకర్ నాయక్, గోనవరం నాగరాజు, బుర్ర శంకర్, ఉప్పలపాడు ఎర్రన్న, పెద్దన్న, నాగన్న,నాగరాజు, బనగానపల్లె పట్టణ వైఎస్ఆర్ పార్టీ నాయకులు అబ్బాస్, మెకానిక్అబెద్, అలిసేన్ ,హైదర్, దేవుడు, రియల్ ఎస్టేట్ వలి, గౌండ వలి, మద్దయ్య,తిరుపాల్, దస్తగిరి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్రా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యాదచ్చేగా నకిలీ మద్యం ఎరులై పారుతుందని ఇందుకు నిదర్శనమే చిత్తూరు జిల్లా మొలకలచెరువు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో బయటపడ్డ వేలాది బాటిల్లు, లేబుళ్లు అన్నారు రాష్ట్రంలో నకిలీ మద్యంతో 400 పైగా మద్యం సేవించి మరణాలు సంబవించాయని పేదలు కూలి పనులు చేసుకునే పెదలే ఈ లిక్కర్ త్రాగి మృత్యువాత పడ్డారని,నాడు %జే% బ్రాండ్ అన్న కూటమి ప్రభుత్వం ఇప్పుడున్న నకిలీ మద్యం ఏ బ్రాండో చెప్పాలి అన్నారు రాష్ట్రంలో విచ్చలవిడిగా బెల్ట్ షాప్ లకు అనుమతి ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఆఫ్రికా లో సైతం మద్యం డిస్టలరీ లు ఉన్నట్లు అఫిడవిట్ లో చూపించిన నకిలీ మద్యం నాయకుడు టీడీపీ ఇంచార్జి జయచంద్ర రెడ్డి,అతని అనుచరులే నని అన్నారు.నకిలీ మద్యం పై సీబీఐ విచారణ చేపట్టాలని నకిలీ మద్యం వల్ల చనిపోయిన బాధిత కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని ఈ నకిలీ మధ్యాన్ని అరికట్టడంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే వైయస్సార్ పార్టీ తరఫున పోరాటాలు ఉదృతం చేస్తామని అన్నారు.

## ప్రజా పిర్యాదులను వెంటనే పరిష్కరిచండి.
### కమిషనర్ ఎన్. మౌర్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 13నంది పత్రిక** ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతుల పరిష్కారంపై సోమవారం సాయంత్రం అన్ని విభాగాల అధికారులు, ఆన్లైన్ ద్వారా సచివాలయ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏ ఏ విభాగంలో పరిష్కారం కానివి ఎన్ని ఉన్నాయి, అవి ఎందుకు పరిష్కారం కాలేదు తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతోనే మన వద్దకు వస్తారని తెలిపారు. అధికారులు కూడా ఆయా విభాగాల సమస్యలను క్షేత్రస్థాయికి వెళ్లి ఎందుకు పరిష్కారం కావడం లేదు అనే విషయాలను తెలుసుకొని నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. పరిష్కారం కానటువంటి వాటిని ఏమైనా ఉంటే వారికి ఎందుకు పరిష్కారం కావడం లేదనే విషయాలను కూడా తెలియజేయాలన్నారు. ఏది ఏమైనా ఆయా విభాగాల అధికారులు మీ వద్దకు వచ్చినటువంటి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి ప్రజల వద్ద నుంచి మన్ననలను పొందాలని సూచించారు. సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని మరోసారి అటువంటి ఫిర్యాదులు అందితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో పారిశుధ్యం మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ రవి, డి.సి.పి. ఖాన్, ఏసీపీ లు, డి.ఈ. లు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ.63.84 లక్షలు



**మహానంది,అక్టోబర్ 13 (నంది పత్రిక):-** మహానంది దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు రూ.63, 84,938 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ సోమవారం ఆలయం లోని అభిషేక మండపంలో స్వామి అమ్మవార్ల హుండీతో పాటు ఉభయ దేవాలయాల హుండీ కానుకల ద్వారా రూ. 62,81,323, అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ. 78,050, గో సంరక్షణ హుండీ ద్వారా రూ.25,565, వీటితోపాటు అమెరికా డాలర్స్ 2 నాన్స్,86 రోజులకు గాను మొత్తం రూ. 63,84,938 లక్షల ఆదాయం వచ్చిందన్నారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో నంద్యాల జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి,ఆలయ ఏఈఓ మధు,పర్యవేక్షకులు,ఆలయ ఇన్స్పెక్టర్లు,,ఆలయ అర్చకులు,సిబ్బంది, పలు సేవా సమితి సేవకులు,తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత దీపావళి అందరి బాధ్యత
### లైసెన్సులేని టపాకాయ దుకాణదారులపై కఠిన చర్యలు
### ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి



**ఆళ్ళగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 13, నంది పత్రిక** సురక్షిత దీపావళి అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు దీపావళి పండుగను కుటుంబంతో సంతోషంగా నిర్వహించు కోవాలని, అలాగే లైసెన్సులేని టపాసుల దుకాణదారులపై కటిన చర్యలు తప్పవని ఆళ్ళగడ్డ రూరల్ సి ఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం రూరల్ పోలీస్ స్టేషన్లో ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్ళగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి దొర్నిపాడు,చాగలమర్రి ఉయ్యాలవాడ, మండలాలలో దీపావళి బాణాసంచా విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు సిఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.దీపావళి పండుగకు బాణసంచా వ్యాపారాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. ప్రభుత్వ లైసెన్సు పొందిన వ్యాపారులే టపాకాయలను విక్రయాలు చేయాలన్నారు. వ్యాపారస్తులు టపాకాయల విక్రయం కోసం తాసిల్దార్ నుండి అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. టపాకాయలను కొనుగోలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు పొందిన షాపుల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా స్టాళ్లువేసినా, బాణసంచా నిల్వ ఉంచినా, విక్రయించినా వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణదారులు తమ షాపు పరిసరాల్లో అగ్ని ప్రమాదం జరగకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందరూ దీపావళి పండుగను సంతోషంగా నిర్వహించు కోవాలని ఆయన తెలిపారు.

## ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం





**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం ప్రతినిధి అక్టోబర్ 13(నంది పత్రిక)** శ్రీశైల దేవస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ధర్మకర్తలమండలిని నియామకం చేసింది. ఈ మేరకు రాష్ట్రపభుత్వం జీ.ఓ. ఆర్‌టినెం. 1237, తేది: 10.10.2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.తదనుగుణంగా దేవదాయశాఖ కమిషనర్ వారు జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి నూతన ధర్మకర్తల మండలి చేత ఈ రోజు (13.10.2025) ఉదయం అసిస్టెంట్ కమిషనర్ మరియు సహాయ కార్యనిర్వహణాధికారి ఇ. చంద్రశేఖరరెడ్డి పదవీ ప్రమాణ స్వీకారాన్ని చేయించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ గౌరవ మంత్రివర్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్, ఆదోని నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు డా. వి. పార్థసారధి విచ్చేశారు. చంద్రవతి కల్యాణమండపంలో జరిగిన ఈ ప్రమాణస్వీకార కార్యక్రమములో నియామకం కాబడిన అధ్యక్షులను మరియు సభ్యులను దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ మరియు సహాయ కార్యనిర్వహణాధికారి వారు ముందుగా స్వాగతించారు. అనంతరం అధ్యక్షులుగా నియామకం కాబడిన శ్రీ పి. రమేష్‌నాయుడు ముందుగా ప్రమాణస్వీకారం చేశారు. తరువాత సభ్యులు వరుసగా, శ్రీ ఏ.వి. రమణ, శ్రీమతి బి. రవణమ్మ, శ్రీ జి. లక్ష్మీశ్వరి, శ్రీమతి కె. కాంతివర్ధిని, శ్రీ ఎస్. పిచ్చయ్య, శ్రీ జె. రేఖాగౌడ్, శ్రీ ఎ. అనిల్‌కుమార్, శ్రీ డి. వెంకటేశ్వర్లు, శ్రీ బి. వెంకటసుబ్బారావు, శ్రీ సి.హెచ్. కాశీనాథ్, శ్రీ యం. మురళీధర్, శ్రీమతి యు. సుబ్బలక్ష్మీ, శ్రీమతి పి.యు. శివమ్మ, శ్రీమతి జి.శ్రీదేవివారి చేత అసిస్టెంట్ కమీషనర్ మరియు సహాయ కార్యనిర్వహణాధికారి వారు ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా ధర్మకర్తలమండలిలో ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించబడిన పలువురు సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి విచ్చేశారు. అనంతరం సభ్యులందరికీ వేదాశీర్వచనముతో పాటు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు మరియు జ్ఞాపిక అందజేయబడ్డాయి. ఈ సత్కార కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి పాల్గొన్నారు. కార్యక్రమములో పలువరు దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ రాష్ట్ర నాయకులు అమీర్ బాబు పుట్టినరోజు వేడుకలు



**కడప చీఫ్ బ్యూరో అక్టోబర్ 13,నంది పత్రిక** మాజీ టిడిపి ఇన్చార్జి రాష్ట్ర మైనార్టీ నాయకుడు అమీర్ బాబు పుట్టినరోజు వేడుకలు సోమవారం కడపలో అభిమానులు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పట్టణ నిరాశ్రయుల గృహమైన ప్రేమాలయం నందు అమిర్ బాబు పేదలకు పండ్లు, స్వీట్స్ ను, అలాగే పేదలకు అన్నదానం కార్యక్రమం చేశారు. అనంతరం అమీర్ బాబు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అంటూ తెలుగుదేశం పార్టీ నినాదాలు ఆయన తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు ఆయన అభిమానులు కొండ సుబ్బయ్య, ఆమూరుబాల దాసు, నాసర్ అలీ లు మాట్లాడుతూ అమీర్ బాబు గత 40 సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీకి ఎన్నో సేవలు చేసి అంచలంచలుగా ఎదిగారని కడప నగరంలో తెలుగుదేశం పార్టీ జెండా కట్టేలేని స్థితిలో ఉంటే అమీర్ బాబు హేమ హేమలను కూడా ఎదిరించి తెలుగుదేశం పార్టీ కోసం నిలబడిన వ్యక్తి అని తనను అడిగితే ఎలాంటి సహాయం అయినా ఆయన చేస్తారని పేదలకు ఇప్పటికి కూడా ఉచిత కల్యాణ మండపాన్ని వివాహాలకు అందిస్తున్నాడని, కరోనా సమయంలో తన బంధువుల సహాయంతో ఎంతోమందికి దగ్గరుండి దహన సంస్కారాలు చేశాడని మచ్చలేని నాయకుడు మంచి మనసున్న గొప్ప మనిషి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, అరీ పుల్ల ఖాన్, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## డాక్టర్ చిత్తలూరి మణిదీప్ కు ఉత్తమ పరిశోధన పత్ర స్వర్ణ పతకం
### -20 వ దక్షిణ భారత దేశ చెవి, ముక్కు, గొంతు వైద్య సదస్సులో పరిశోధన పత్రం సమర్పించిన డాక్టర్ మణిదీప్
### -యువ వైద్యుల విభాగంలో ఉత్తమ పరిశోధన పత్రం



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 13 . (నంది పత్రిక ):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి, ముక్కు, గొంతు అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హోటల్ లో గత మూడు రోజులుగా జరిగిన సంయుక్త 20 వ దక్షిణ భారతదేశ,43 వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి, ముక్కు, గొంతు వైద్యుల సదస్సులో నంద్యాల మధుమణి ఆసుపత్రి చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ మణిదీప్ "స్ఫినాయిడ్ సైనస్ శస్త్ర చికిత్స" లపై యువ వైద్యుల విభాగంలో సమర్పించిన పరిశోధన పత్రానికి ఉత్తమ పరిశోధన పత్రంగా యువ విభాగంలో బంగారు పతకానికి ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి,ముక్కు, గొంతు వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ అప్పారావు, డాక్టర్ మూర్తి, డాక్టర్ రెహమాన్, డాక్టర్ కృష్ణ కిషోర్, డాక్టర్ కుమార్ చౌదరి లు ఈ పురస్కారాన్ని డాక్టర్ మణిదీప్ కు సదస్సు ముగింపు కార్యక్రమంలో అందజేశారు. ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా డాక్టర్ మణిదీప్ ను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ, రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత,నంద్యాల గైనకాలజీ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి,డాక్టర్ వసుధ లు అభినందించారు.

### ఈపీఎఫ్ఓ శుభవార్త... ఇక 100 శాతం పీఎఫ్‌ను తీసుకోవచ్చు!

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ఉద్యోగులకు ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. పీఎఫ్ పాక్షిక ఉపసంహరణ విషయంలో నిబంధనలను సరళతరం చేయడానికి సిద్ధమైంది. దీనిలో భాగంగా పీఎఫ్ నిధిలో ఉపసంహరించుకోగల బ్యాలెన్స్‌లో 100 శాతం వరకు తీసుకోవచ్చు.

## ప్రియదర్శిని విద్యార్థుల ప్రతిభ
### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా అవార్డులు



**ప్యాపిలి, అక్టోబర్ 13.** హైదరాబాద్ లోని దాశరథి ఆడిటోరియం లో ఆదివారం జరిగిన జాన్సన్ పబ్లికేషన్స్ వారి టాలెంటోత్సవ్ లో ప్రియదర్శిని విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు విద్యార్థులకు మెమెంటో, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రియదర్శిని పాఠశాలకు చెందిన విద్యార్థులు అన్సర్, మైథిలి, రామ్ చరణ్ లు అకాడమిక్,ఆర్ట్స్ తదితర విభాగాల్లో ప్రతిభ చాటుకున్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతులమీదుగా తమ పాఠశాల విద్యార్థులు అవార్డులు అందుకోవడం సంతోషం గా ఉందని ప్రధానోపాధ్యాయులు పార్థసారథి, కరస్పాండెంట్ రసూల్ బేగం తెలిపారు.

## వేల ఎకరాలు ఆక్రమించిన భూ కబ్జాదారులు రాజకీయ నాయకులపై పోరాటానికి సిద్ధమైన పేదలు
### వారం రోజుల్లో భూమి అప్పగించకపోతే తహసిల్దార్ కార్యాలయం ముట్టడి- వ్యవసాయ కార్మిక సంఘం హెచ్చరిక!



**కాశినాయన, అక్టోబర్ 13 (నంది పత్రిక):** మండల పరిధిలోని నాయనపల్లె సర్వే నంబర్లు 217 మరియు 129లో రాజకీయ నాయకులు, భూకబ్జాదారులు ఆక్రమించిన వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకొని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మండలంలో వేలాది ఎకరాలు రాజకీయ నాయకులు రాత్రికి రాత్రే చదును చేసి, దొంగ కరెంటు లైన్లు లాగించి, దొంగ ట్రాన్స్ఫర్లు బిగించి ఆక్రమించుకున్నారు. పేదల కడుపు కోసిన ఈ భూములను ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకొని పేదలకప్పగించాలి" అన్నారు.వారం రోజుల్లో రెవెన్యూ అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వకపోతే ఈనెల 20వ తేదీ సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. అక్కేమ్ గుండ్ల, ఆమగంపల్లె, ఇటుకలపాడు, వరికుంట్ల, సావిశెట్టిపల్లె, నాయనపల్లె, కోడిగుడ్లపాడు, బాలాయపల్లె గ్రామాల పేదలు గత పది సంవత్సరాలుగా ఈ భూములపై సాగు చేస్తున్నప్పటికీ, వారికి పట్టాలు ఇవ్వడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు పోలయ్య, వరికుంట్ల బాబు, వీరయ్య, సుదర్శన్ బాబు, వెంకటేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. మొదటి రోజు రిలే నిరాహార దీక్షలో రవణమ్మ, స్మైలీ వెంకట సుబ్బమ్మ, ఊర సుబ్బమ్మ, సుధా, మేరమ్మ, బాబు, కిరణ్, ప్రశాంత్, వరకుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# బహిరంగ సభకు వచ్చే ప్రజలకు మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు బాగా కల్పించండి





## రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్

**కర్నూలు, నంది పత్రిక......** బహిరంగ సభకు వచ్చే ప్రజలకు మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు బాగా కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ %d% రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ తెలిపారు.. సోమవారం గౌరవ ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధాన మంత్రి వర్యుల ఏర్పాట్ల పై రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు నారాయణ , ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ , రాష్ట్ర రెవెన్యూ %d% రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ , రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి , రవాణా శాఖా మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ , ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు.. ప్రధాని మోదీ పర్యటన రీత్యా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని మంత్రులు సూచించారు.. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు....సమావేశంలో ఐఏఎస్ అధికారి విజయ సునీత, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర , అనంతపురం ఎంఎల్ఏ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ , ఆదోని ఎంఎల్ఏ డా.పార్థసారథి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వర రావు, కనిగిరి ఎమ్మెల్యే నరసింహ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్గా (ఏపీఐఐసీ) మంతెన రామరాజు, తదితరులు పాల్గొన్నారు..

# హ్యాపీ కిడ్స్ పాఠశాలల బ్రాంచ్ ల పేరుతో గుర్తింపు లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి గుర్తింపు రద్దు చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట ఆందోళన

**కడప బ్యూరో అక్టోబర్ 13 నంది పత్రిక** కడప నగరం, మాధవరంలో హ్యాపీ కిడ్స్ పాఠశాలల యాజమాన్యం అనిల్ కుమార్ రెడ్డి కేవలం రెండు పాఠశాలలు తీసుకొని మరో ఏడు పాఠశాలలో అనధికారికంగా పాఠశాల విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లల్లో పాఠశాలలు బ్రాంచ్ లు నెలకొల్పి నిర్వహిస్తున్నారని ఈ వ్యవహారం పై పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ దృష్టికి తీసుకువెళ్లిన యాజమాన్యానికి అమ్ముడుపోయారని వారి వైఖరికి నిరసనగా సోమవారం విద్యార్థి యువజన ప్రజా సంఘం నాయకులు ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట అందులో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కడప నగరం మాధవరంలో హ్యాపీ కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి కేవలం రెండు పాఠశాలలో నెలకొల్పి మరో 7 పాఠశాలలు అనుమతి లేకుండా నిర్వహిస్తూ మాది పులివెందల అని వైసీపీ పార్టీ మరియు అధికార పార్టీ నాయకులు అందరూ నాకు తెలుసా అని చెప్తున్నారన్నారు.ఇటీవల ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో కూడా వైకాపా చెందిన నాయకులు మాధవరంలోని తమ పాఠశాలల నుండే డబ్బులు ఇతర వ్యవహారాలన్నీ నడిపించారని అదే విధంగా అధికార పార్టీ నాయకుల్లో కూడా మా బంధు ఘనం ఉందని ప్రతి నెల డిప్యూటీ డిఈవో రాజగోపాల్ రెడ్డి, పాఠశాల విద్యాశాఖ ఏడి విజయ్ కుమార్, పాఠశాల విద్యాశాఖ సూపర్డెంట్ బాలునాయక్ తో పాటు పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శామ్యూల్ కు ,ఈ విద్యా సంవత్సరం ప్రతి రోజు 10 వెల రూపాయలు గుర్తింపు లేకుండా కొనసాగున్నందుకు డైరెక్ట్ గా వారికి ఇస్తున్నట్లు ఆరోపించారు .ఇలా విద్యార్థులు తల్లిదండ్రులను పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు మోసం చేస్తూ మరో 7 పాఠశాలలో అనుమతి లేకపోయినా గాని కడపలో మాధవరంలో నిర్వహిస్తుండడం సిగ్గుచేటు అన్నారు. క్వాలిఫైడ్ టీచర్లు లేకపోయినా సీబీఎస్ఈ అనుమతి లేకపోయినా కూడా నిర్వహిస్తున్నారు అన్నారు. ఈ వ్యవహారం పై స్వయాన ఆర్జెడికి ఫిర్యాదు చేసిన ఎటువంటి విచారణ కాని చర్యలు గాని తీసుకోకుండా ప్రతి నెల మామూళ్లకే తల ఒగ్గుతున్నారన్నారు.అదేవిధంగా హ్యాపీ కిడ్స్ పాఠశాలలో చదివే పలువురు విద్యార్థులు ఎయిడెడ్ పాఠశాలలో కూడా అడ్మిషన్లు పెట్టారన్నారు.కావున ఇప్పటికైనా పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ స్పందించి గుర్తింపు లేకుండా కొనసాగుతున్న హ్యాపీ కిడ్స్ పాఠశాలల బ్రాంచ్ లు




రద్దు, చేయకపోతే ఆందోళనలో తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి ఏడి విజయ్ కుమార్ కు, వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, ఎఐఎస్ బి జాతీయ కార్యదర్శి జాల జయవర్ధన్,ఆర్ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు యాదవ్, ఆర్ఎం పిఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ .యన్ .రాజా, ఎఐబిఎస్ ఎస్ జిల్లా కార్యదర్శి బి. జగన్ నాయక్, పీఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొడవటికంటి నాగరాజు ఎం.ఆర్.పి.ఎస్.ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు ఎం.ఆర్.పి.ఎస్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు ,రెవెల్యూషనరీ యువజన సంఘం మహేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం కోట ఇవ్వాలి.

## జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున డిమాండ్.

**కడప బ్యూరో అక్టోబర్ 13, నంది పత్రిక** బీసీ ఫ్రంట్ అధ్యక్షుడు గూడూరు రామచంద్ర అధ్యక్షతన పులివెందుల నియోజకవర్గ మండల లీడర్ల సమావేశం జరిగింది ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు అవ్వరు మల్లికార్జున ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా అవ్వారు మల్లికార్జున మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కచ్చితంగా 50% వాటా ఇవ్వాలని




డిమాండ్ చేశారు రాష్ట్రంలో కేవలం బీసీలను ఓటు బ్యాంకు గా తప్ప రాజకీయ పదవులకు దూరంగా ఉంచుతున్నారన్నారు బీసీలకు కేవలము పథకాలు మాత్రమే ఇచ్చి పదవులు మాత్రం అగ్రవర్ణాలు తీసుకుంటున్నారని ప్రభుత్వంలో అగ్రవర్ణాలదే ఆధిపత్య పోరు నడుస్తుందని బీసీలపై కపట ప్రేమ చూపుతున్నారని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి బీసీ కుల గణన చేసి బీసీల వాటాను బీసీలకు కేటాయించాలని కోరారు బీసీ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు గూడూరు రామచంద్ర మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బీసీలను నిలబెడతామన్నారు ప్రభుత్వం కచ్చితంగా 50% వాటాను ఇవ్వాలని డిమాండ్ చేశారు జిల్లాలో బీసీల చైతన్య కార్యక్రమాలను చేసే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు అందులో భాగంగా బీసీ చైతన్య యాత్రను జిల్లా వ్యాప్తంగా రూపొందించనున్నట్లు రామచంద్ర తెలుపారు. ఈ సమావేశానికి పులివెందల నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భక్తాంజనేయులు జి రామకృష్ణ గురు బీసీ గంగలు, ప్రతాపరెడ్డి బిసి ఎస్సి ఎస్టి నాయకులు పాల్గొన్నారు

# ధర్మారం తండాలో ఘనంగా పోషణ మాసోత్సవం నిర్వహణ.

**కేసముద్రం, అక్టోబర్ 13(నంది పత్రిక):** ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు నిర్వహిస్తున్న పోషణ అభియాన్ (పోషణ మాసం) కార్యక్రమంలో భాగంగా కేసముద్రం మండలం కల్వల సెక్టార్ లోని ధర్మారం తండా, ధర్మారం తండాలోని వెంక్య తండా అంగన్ వాడీ కేంద్రాలు సంయుక్తంగా సోమవారం ధర్మారం తండా గ్రామ పంచాయితీలో పోషణ మాసోత్సవ



వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, గ్రుడ్లు, చిరుధాన్యాలు, ఆకుకూరలతో ప్రదర్శన ఏర్పాటు చేసి పౌష్టికాహారంపై తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు అవగాహన కల్పించారు. చిన్నపిల్లలకు ఎలాంటి జంక్ ఫుడ్ ఇవ్వవద్దని, నూనె పదార్థాలు, చక్కెర, చిప్స్ వంటి వాటికి దూరంగా ఉంచాలని సూచించారు. గర్భిణీగా ఉన్నప్పుడు సరైన పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన శిశువు జన్మిస్తుందని తెలిపారు. తల్లులు, గర్భిణీ స్త్రీలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు కున్సోత్ లలిత, బానోత్ పద్మ, అన్నారం అంగన్ వాడీ టీచర్ చేపూరి భారతి, ఆయా బానోత్ అరుణ తో పాటు పలువురు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# న్యూ ఢిల్లీలో సీఎం చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశం.

## నంద్యాల జిల్లా పర్యటనకు పీఎం నరేంద్రమోడీనీ మరోమారు ఆహ్వానించిన సీఎం చంద్రబాబు





న్యూ ఢిల్లీలో సోమవారం సాయంత్రం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశమైయ్యారు. ఈ నెల 16 వ తేది గురువారం భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ నంద్యాల జిల్లా పర్యటన ఖరారు అయింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీనీ కలుసుకునే ముందు రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ ఎంపీలు డాక్టర్ బైరెడ్డి శబరి, లావు శ్రీకృష్ణ దేవరాయలు తదితరతో మాట్లాడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారత ప్రధాన మంత్రితో సమావేశమై మరో మారు నంద్యాల జిల్లా పర్యటనకు, శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల దర్శనం, నంద్యాల జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద జరిగే భారీ బహిరంగ సభకు ఆహ్వానించి, ఇక్కడి ప్రజల ఆకాంక్షను ప్రధానమంత్రి నరేంద్రమోడీకి సీఎం చంద్రబాబు వివరించారని టీడీపీ వర్గాలు తెలిపాయి. రాయలసీమ సమస్యలు, నంద్యాల జిల్లా ప్రధాన సమస్యలు, శ్రీశైల దేవస్థానం భవిష్యత్ అభివృద్ధికి భారత ప్రధాన మంత్రి ద్వారా చేకూరే నిధులు, హామీలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సీఎం చంద్రబాబు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వివరించి, ప్రధానమంత్రికి విన్నపాలు అందజేశారు.





# మార్కెట్ లో తడిసిన మొక్కజొన్నలను పరిశీలించిన చైర్మన్.

**కేసముద్రం, అక్టోబర్ 13(నంది పత్రిక):** ఆదివారం కురిసిన అకాల వర్షానికి మార్కెట్ లో తడిసిన మొక్కజొన్న లను సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి పరిశీలించి, రైతులతో మాట్లాడి, ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చైర్మన్ తో పాటు మార్కెట్ కమిటీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# నకిలీ మద్యం పాలసీ సూత్రదారులను వెంటనే అరెస్ట్ చేయాలి : డాక్టర్ సుధీర్ దారా

## వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త.

### గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు.. ప్రజల ప్రాణాలను బలి కొంటున్న కూటమి ప్రభుత్వం.

**నందికొట్కూరు అక్టోబర్ 13 ( నంది పత్రిక)** చంద్రబాబు కూటమి ప్రభుత్వం నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటుందని, గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా నకిలీ మద్యం ఏరులై పారుతుందని, బెల్ట్ షాపు ఉంటే బెల్ట్ తీస్తానన్న చంద్రబాబు మాటలు నీటి మీద బుడగలు లాంటివని, నకిలీ మద్యం తయారీ



వెనుక ఉన్న బడా బాబులను కటకటాల్లో నెట్టేంతవరకు వైసిపి పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని నందికొట్కూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దారా హెచ్చరించారు. సోమవారం వైయస్సార్సీపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వ నకిలీ మద్యం విధానాన్ని వ్యతిరేకిస్తూ నందికొట్కూరు వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుదీర్ దారా ఆధ్వర్యంలో అంబేద్కర్ మరియు పటేల్ విగ్రహాలకు పూలమాలు వేసే నివాళులర్పించి రోడ్డుపై నిరసిస్తూ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ దారా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉంటే బెల్టు తీస్తానన్న మాటలు నేడు ఏమయ్యాయని ప్రశ్నించారు. గ్రామాలలో విచ్చలవిడిగా ఎక్కడ చూసినా టిడిపి నాయకుల కన్ను సన్నుల్లో బెల్ట్ షాపులలో నకిలీ మద్యం ఏరులై పారుతుంది అన్నారు. ఎమ్మెల్యేలు ఎంపీలు నకిలీ మద్యం తయారుచేసి కీలక పాత్రధారులుగా మారి ప్రజాతనాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి స్థానిక ఎక్సైజ్ కార్యాలయం నందు గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులను మరియు పరిమిట్ రూములను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కొనసాగించారు. నకిలి మద్యం తయారుచేసి అమ్మడంలో కీలక పాత్రధారులను అరెస్టు చేయకపోతే ప్రజల తరఫున వైసిపి పార్టీ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎక్సైజ్ ఎస్సై కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పుల్యాల దివ్య, కరిమునిస, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జుల రమేష్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాటం వెంకటరమణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివరామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు పుల్యాల నాగిరెడ్డి, రాష్ట్ర నాయకులు మన్సూర్ , వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ భాష, వైసీపీ నాయకులు యాట ఓబులేష్, కౌన్సిలర్ రాహూఫ్, షేక్ నాయబ్, నాయకులు అబూబుకర్, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మార్కెట్ రాజు, యూత్ పట్టణ అధ్యక్షుడు లడ్డు, వైసిపి రాష్ట్ర విద్యార్థి యువత నాయకులు మాధురి గౌడ్, జిల్లా అధ్యక్షుడు సురేష్,శాతనకోట సర్పంచ్ జనార్ధన్ గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ వైవి రమణ, వివిధ మండలాల నాయకులు మరియు మహిళా విభాగం నాయకురాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి

**నందికొట్కూరు అక్టోబర్ 13( నంది పత్రిక )** ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలని లక్ష్యమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ బైరెడ్డి శబరి సహకారంతో 10 లక్షల ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ దాసు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో వాటర్ ప్లాంట్



నిర్మాణమునకు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపీ బైరెడ్డి శబరి నియోజకవర్గంలో సురక్షితమైన నీరు ప్రజలకు అందించాలన్న సదుద్దేశంతో నూతన మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రజలకు సురక్షితమైన నీరు అందించడమే కాకుండా మెరుగైన మౌలిక వసతుల సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేశ్వరరావు, కౌన్సిలర్ చాంద్ బాషా, లాలూ ప్రసాద్, వార్డ్ ఇన్చార్జిలు ఉస్మాన్ బేక్, సప్తె సత్యనారాయణ, వి ఆర్ శ్రీను, మోటు మురళి, గుణశేఖర్ రెడ్డి, పుల్లారెడ్డి, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మరియు ఆర్టీసీ ఉద్యోగులు ప్రజలు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బిఈడి కళాశాలను తక్షణమే సీజ్ చేయాలి.

## వేటూరి రంగస్వామి. జిల్లా కార్యదర్శి డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్.

**నందికొట్కూరు అక్టోబర్ 13( నంది పత్రిక )** రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ బీఈడీ కళాశాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టి, నందికొట్కూరు పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న షిరిడి సాయిబాబా, శివ సాయి కృష్ణ బీఈడీ కళాశాలల గుర్తింపును రద్దు చేసే సీజ్ చేయాలని డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బీడ్ కళాశాలలను గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ జిల్లా కార్యదర్శి వేటూరి రంగస్వామి ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ సోమేశ్వరమ్మకు వినతి పత్రం అందజేశారు. పట్టణంలో నిర్వహిస్తున్న షిరిడీ సాయిబాబా,



శివ సాయి కృష్ణ బీఈడీ కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు అన్నారు. కళాశాలకు సొంత భవనం లేకుండా, తాత్కాలిక భవనాల్లో నిర్వహిస్తూ, స్థానిక విద్యార్థులకు చదువుకునేందుకు సీట్లు కల్పించకుండా, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు కేటాయిస్తూ వేలాది రూపాయలు వసూలు చేసి దోచుకుంటున్నారని వారిపై రాయలసీమ యూనివర్సిటీ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కార్యదర్శి రంగస్వామి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్ నాయకులు రియాజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువ పనులను పరిశీలించిన: క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్

**అమరాపురం నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 13:** మండల పరిధిలోని ఆలద పల్లి గ్రామపంచాయతీ సమీపంలో హంద్రీనివా కాలువ పనులు శరవేగంగా పనులు జరుగుతున్నాయి ఆ పనులను మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్ తోటి సన్నిహితులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గానికి గత వారం రోజుల నుంచి



హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జలాలు వస్తున్నాయి. ఇప్పటికే మానూరు చెరువు నిండి హారే సముద్రం చెరువుకు వస్తున్నాయి. అది కూడా ఇంకా మూడు నాలుగు రోజుల్లో పూర్తిగా నిండిన తర్వాత అమరాపురం మండలం హలకూర్ చెరువుకు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జాలాలు, అమరాపురం మండలం పోలిమేరకు వస్తున్న సందర్భంగా ఎంతో హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. అనంతరం అమరాపురం చెరువుకు కృష్ణ జలాలు తాకడం తథ్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండురంగప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులు అన్ని వసతి గృహాలను తనిఖీ చేయాలి.







**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి.**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

కేసముద్రం, అక్టోబర్ 13(నంది పత్రిక): ప్రత్యేక అధికారులు అన్ని వసతి గృహాలను తనిఖీ తనిఖీ చేయాలని, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో వచ్చే మూడు రోజులు ప్రత్యేక అధికారులు తనిఖీ నిర్వహించి, పరిసరాలను పరిశీలించి, పిల్లలతో కలిసి భోజనం చేసి, వసతి గృహాలలో ప్రస్తుత పరిస్థితులను గమనించాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు వారి పర్యటన కార్యక్రమంలో పక్కాగా వసతి గృహాల నిర్వహణ తనిఖీలు చేసి నివేదికను సమర్పించాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, సబ్జెక్టుల వారిగా విద్యాబోధన అందించి ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. షెడ్యూలు ప్రకారం నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించే విధంగా వసతి గృహాల ప్రిన్సిపాల్, వార్డెన్లు, టీచర్లను ఆదేశించాలని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులలో మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన ఎస్.నారాయణ గ్రామం లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వివిధ పనులకు సంబంధించిన పనులకు ఎటువంటి మినహాయింపు లేకుండా బిల్లులను ఇప్పించాలని కోరారు. బెస్ట్ అవేలబుల్ స్కీం ద్వారా అడ్మిషన్ పొందిన జిల్లాకు చెందిన విద్యార్థుల తల్లి తండ్రులు తమ పిల్లలు ఈ స్కీం ద్వారా అడ్మిషన్ పొంది వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల ఫీజులు ప్రభుత్వం ద్వారా సకాలంలో చెల్లింపు జరగకపోవడం వలన విద్యార్థులను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాపరిధి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గత 9 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంటిజెంట్ వర్కర్స్ 2021-2022 సంవత్సరము తర్వాత అప్పటి నుండి ఇప్పటివరకు ఎలాంటి జీత భత్యాలు లేవని తమ జీతభత్యాలు ఇప్పించగలరని కోరారు. నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామానికి చెందిన ఆమంచి లక్ష్మి తనకు ఇందిరమ్మ కమిటీ తీర్మానం ద్వారా ఎంపికైన ఇందిరమ్మ ఇంటికి అధికారుల ఉత్తర్వులను ఇప్పించాలని కోరారు.వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణిలో ప్రజలు చేసుకున్న (46) దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో సంబంధిత విభాగానికి పంపి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీ రామ్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, గ్రౌండ్ వాటర్ అధికారి వేముల సురేష్, సివిల్ సప్లై డీఎం కృష్ణవేణి, సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, వెల్ఫేర్ అధికారిణి సబిత, ఎస్సీ, బిసి వెల్ఫేర్ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, ఇండస్ట్రీస్ జిఎం శ్రీమన్నారాయణ రెడ్డి, లిడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు రాఘవరెడ్డి, వినోద్, జిల్లాలోని మున్సిపల్ కార్యాలయాల మేనేజర్లు, డిప్యూటీ తహశీల్దార్లు, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# నీటిపారుదల శాఖపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.

**మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్.**



కేసముద్రం, అక్టోబర్ 13(నంది పత్రిక): సోమవారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే మురళి నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మహబూబాబాద్ నియోజక వర్గానికి ఎంతో మంది ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు కానీ ఇరిగేషన్ శాఖ పై దృష్టి సారించలేదు. కనీసం ఇరిగేషన్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయలేదు. కానీ మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్య మురళి నాయక్ ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి అన్ని శాఖల అధికారులతో రివ్యూ లు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఇదే క్రమంలో నీటి పారుదల శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి మానుకోట రికార్డు బ్రేక్ చేశారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు రేవంత్ సర్కార్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తుందన్నారు. గతంలో నిర్మించిన కెనాల్ లో డిబిఎం కెనాల్ పూడికతో నిండి చెట్ల పొదలు, ముళ్ళ పోదలతో నిండిపోయి డిబిఎమ్ కెనాల్ ద్వారా నీరు వెళ్లకుండా ఇబ్బందులకు గురవుతుందని, ఇకనుండి కెనాల్ లో పూడిక నిలువలు ఉండకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. అలాంటి ఘటనలు పునరావృతం అయితే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ వరస రివ్యూలకు అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మానుకోట నియోజకవర్గానికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి పట్ల మానుకోట నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ఎస్సీ రామకృష్ణ, ఈఈ వీరస్వామి, ఈఈ అప్పయ్య, ఏఈఈ శ్రావణి పాల్గొన్నారు.

# సుశ్రీత్ దరహాస్ మరణం పట్ల నివాళులర్పించిన సమ్మి గౌడ్.

**లైన్ ఇన్స్ పెక్టర్ మేడి శ్రీను ను పరామర్శించిన సమ్మయ్య గౌడ్.**



కేసముద్రం, అక్టోబర్ 13(నంది పత్రిక): కేసముద్రం మండలం పెద్దమోరి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన లైన్ ఇన్స్ పెక్టర్ మేడి శ్రీను-కవితల కుమారుడు సుశ్రీత్ దరహాస్(ధోని) అకాల మరణం చెందడంతో పట్ల సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధాతప్త హృదయంతో లైన్ ఇన్స్ పెక్టర్ శ్రీను కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, సుశ్రీత్ ధరహాస్ చిత్ర పటం వద్ద నివాళులర్పించి అతని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ, కాలనీవాసులు అందే గురువయ్య, మేడి సుధాకర్, సారంపల్లి పెద్ద వెంకట్ రెడ్డి, భానోత్ కిషన్ నాయక్, శీలం నవీన్, యూత్ కమిటీ సభ్యులు అందే అనిల్, అందే సునీల్, మట్టే రాఘవ, మేడి నవీన్, మేడి మోహన్, మట్టే ఉదయ్, అందే చింటూ, అందే నవీన్, దడిపల్లి యాకూబు, కంటిపూడి కవిత, గడిపెల్లి ఉమ, అందే లక్ష్మి, మట్టే పద్మ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికతకు గొడ్డలిపెట్టుగా మారిన 190 జీవో ను సవరించాకే డిప్యూటేషన్ల ప్రక్రియ చేపట్టాలి.

**190 జీవో లోని మూడు, ఐదవ పారాను పునఃసమీక్షించాలి.**

**ఉద్యోగి తన సేవ పుస్తకంలో పొందుపరిచిన జిల్లానే స్థానిక జిల్లాగా పరిగణించాలి.**

**317 జీవో అమలులో తమ సొంత జిల్లా దక్కని ప్రతి ఉపాధ్యాయుడికి డిప్యూటేషన్ అవకాశం ఇవ్వాలి.**

**టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్.**



కేసముద్రం, అక్టోబర్ 13(నంది పత్రిక): జిఓ 317 బాధిత ఉపాధ్యాయులు తమ స్థానిక జిల్లాకు డిప్యూటేషన్ ద్వారా వెళ్లడానికి తెచ్చిన 190 జీవోలో తప్పుల వల్ల జరిగే నష్టంపై తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ స్పందిస్తూ జిఓ 317 అమలులో అనేక మంది ఉపాధ్యాయులు తమ స్థానిక జిల్లా కాకుండా వేరే జిల్లాలలోకి బదిలీ చేయబడ్డారని ఈ పరిస్థితిలో ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జిఓ.ఎంఎస్.నెం.190(తేదీ. 03-10-2025) ద్వారా వారికి డిప్యూటేషన్ మూడు సంవత్సరాల పాటు సొంత జిల్లాలో పనిచేసే అవకాశం కల్పించడం ఒక సానుకూల నిర్ణయం అయినప్పటికీ, ఆ జీవోలోని కొన్ని నిబంధనలు ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. 190 జీవోలోని పేరా 3, 5 ప్రకారం 317 జీవో ద్వారా ఏ ఉద్యోగికి ఏ జిల్లా కేటాయించబడిందో అదే జిల్లాలో పనిచేస్తున్నప్పటికీ అతనికి డిప్యూటేషన్ అర్హత ఉండదని పేర్కొన్నారని, ఈ నిబంధన వల్ల అనేక మంది ఉపాధ్యాయులు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదాహరణకు, హనుమకొండ, వరంగల్ జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు నియామకాల సమయంలో మహబూబాబాద్ జిల్లాలో పోస్టింగులు పొందగా, 317 జీవో అమలులో వారి సొంత జిల్లా అయిన హనుమకొండ, వరంగల్ కి ఆప్షన్ ఇచ్చినప్పటికీ, సీనియారిటీ పేరుతో మళ్లీ మహబూబాబాద్ జిల్లాకే కేటాయించబడ్డారనీ, ఇప్పుడు 190 జీవో ప్రకారం వీరికి తమ సొంత జిల్లాలకు డిప్యూటేషన్ ద్వారా వెళ్లే అవకాశం ఇవ్వకపోవడం పూర్తిగా అన్యాయమని దుయ్యబట్టారు. ఉపాధ్యాయుడు ఎక్కడ నియమించబడ్డాడు అనేది ప్రభుత్వ విధానం కారణంగా వచ్చిన పరిమితిబీ కానీ అతని సొంత జిల్లా హక్కును ఆ నిబంధనతో నిరాకరించడం న్యాయబద్ధం కాదన్నారు. ఉపాధ్యాయుల నియామక సమయంలో స్థానిక జిల్లా వివరాలు తన సేవా పుస్తకంలో పొందుపరిచి ఉంటాయని, దాని ఆధారంగానే స్థానికతను గుర్తించాలని తదనగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అప్పుడు మాత్రమే ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని వివరించారు. ఉపాధ్యాయుల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం తక్షణమే సవరణ జీవో జారీ చేయాలని సురేందర్ డిమాండ్ చేశారు

# మత్తు పదార్థాలు లేని సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

**విద్యాసంస్థలు, రైల్వే, బస్ స్టేషన్లు, ప్రజలు సంచరించే ప్రదేశాలలో విస్తృత ప్రచారం కల్పించాలి.**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

కేసముద్రం, అక్టోబర్ 13(నంది పత్రిక): మహబూబాబాద్ జిల్లాను మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డివిజన్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి, డి.ఎస్.పి, ఎక్సైజ్, అన్ని విద్యాసంస్థల హెచ్ ఓ డి లు, వైద్య ఆరోగ్యశాఖ తదితర సంబంధిత విభాగాలతో కలిసి డ్రగ్స్ నిర్మూలనపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు వారికి ముందస్తు అవగాహన సదస్సులు నిర్వహించి డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అంగన్వాడీ కేంద్రాలు, తదితర సంక్షేమ వసతి గృహాల ప్రార్థనా సమయాలలో డ్రగ్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించాలని, జిల్లా లోని రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, చికెన్ సెంటర్లు, రెస్టారెంట్లపై ప్రత్యేక నిఘా పెట్టి నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు. మున్సిపల్ పరిధి, గ్రామపంచాయతీ పరిధిలలో గుడుంబా తయారీ, రవాణా, వినియోగంపై నిఘా పెంచి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగంపై జరిగే దుష్పరిణామాలపై ప్రజలకు ప్రచారం కల్పించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు గుడుంబా, డ్రగ్స్, ఎన్డిపిఎల్ తదితర పదార్థాలను రవాణా సరఫరా చేసిన వారిని గుర్తించి (1430) కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అన్ని విభాగాల సమన్వయంతో జిల్లాలో డ్రగ్స్, గుడుంబా, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిఈఓ దక్షిణామూర్తి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్ లకావత్, జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాసరావు, దేశీ రామ్, శ్రీనివాస్, ఆర్ సి ఓ లు, డ్రగ్ ఇన్స్ పెక్టర్ ఉమారాణి, ఎక్సైజ్ అధికారి అశోక్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థుల నడుమ రావుల మహికా రెడ్డి జన్మదిన వేడుకలు.



కేసముద్రం, అక్టోబర్ 13(నంది పత్రిక): మహబూబాబాద్ లయన్స్ క్లబ్ సీనియర్ ఫాస్ట్ జోన్ చైర్మన్ రావుల రవిచందర్ రెడ్డి, విజితా రెడ్డిల మనవరాలు రావుల మహికా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం తాళ్లపూసపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల మధ్య కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, అంగన్వాడి టీచర్లకు కుర్చీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ మాధవపెద్ది వెంకట్ రెడ్డి, సీనియర్ లయన్స్ సభ్యులు రంగారెడ్డి, లయన్ రావుల రవిచందర్ రెడ్డి, ట్రెజరర్ కొండపల్లి కరుణాకర్ రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ విజితా రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ గొర్రె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా ప్రజావాణి: రోడ్లు, పార్కుల ఆక్రమణలపై వెల్లువెత్తిన ఫిర్యాదులు

హైదరాబాద్ మహానగరంలో భూకబ్జాలు, ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. పార్కులు, రోడ్లు, చెరువులు, చివరికి శ్మశాన వాటికలను కూడా వదలకుండా కబ్జాదారులు చెరబడుతున్నారు. ఈ సమస్యలపై బాధితులు సోమవారం జరిగిన హైడ్రా ప్రజావాణికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొత్తం 48 ఫిర్యాదులు అందగా, వాటిలో అత్యధికం భూ ఆక్రమణలకు సంబంధించినవే కావడం గమనార్హం. ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వయంగా స్వీకరించి, తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వరద కాలువలు మాయం.. నీట మునుగుతున్న కాలనీలు ప్రజావసరాలను ఏమాత్రం పట్టించుకోకుండా కొందరు లే ఔట్ల స్వరూపాలను మార్చేస్తున్నారు. ప్లాట్ల పక్కన ఉన్న పార్కు స్థలాలను మాయం చేయడం, డెడ్ ఎండ్ రోడ్లను కబ్జా చేయడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. చెరువులకు అనుసంధానంగా ఉన్న వరద కాలువలను మూసివేయడంతో లేదా దారి మళ్లించడంతో కాలనీలు, బస్తీలు నీట మునుగుతున్నాయని పలువురు వాపోయారు.

# జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జాబ్ మేళ.



కేసముద్రం, అక్టోబర్ 13(నంది పత్రిక):మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీనివాస నర్సరీ మహబూబాబాద్, మారుతీ ఆగ్రోటేక్ మహబూబాబాద్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అడ్వైజరీ, గ్రూప్ లీడర్స్ పోస్టులకు 10 వ తరగతి ఉత్తీర్ణతతో 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు వారి స్వంత మండలాలలో పనిచేయుటకు అర్హత కల్గిన స్త్రీ/పురుష అభ్యర్దులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు 2025 అక్టోబర్ 15 న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు తేది: 15.10.2025 న ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 2 గం.ల వరకు జిల్లా కలెక్టరేట్ లోని రెండవ అంతస్తు రూం.నెం.25 లోని జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో సంప్రదించి వివరాలు పొందవచ్చని పేర్కొన్నారు.

# ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎమ్ఎమ్ఎస్ స్టడీ మెటీరియల్స్ ఉచిత పంపిణీ.

**మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా పేద విద్యార్థులకు చేయూత.**

కేసముద్రం, అక్టోబర్ 13(నంది పత్రిక):మిషన్ విద్య విజ్ఞాన్ సేవ కార్యక్రమంలో భాగంగా, నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎమ్ఎమ్ఎస్ ఉపకార వేతనం కొరకు నిర్వహించే పోటీ పరీక్షకు స్టడీ మెటీరియల్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బందేల రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే విద్యార్థుల శ్రేయస్సు కోసం ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ పలు కార్యక్రమాలు, పుస్తకాల పంపిణీ, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, శాస్త్రవేత్త మోహన్ మార్గదర్శకత్వంలో, సంస్థ 2010 సంవత్సరం నుండి గ్రామీణ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యా అవకాశాలు అందిస్తూ, వారి కలలను నిజం చేసేందుకు కృషి చేస్తోంది. విద్యార్థులు ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ గైడెన్స్ కోసం వాట్సాప్ నంబర్ 78927 82387 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్, బి.విజయ్ చందర్, జి.కృష్ణవేణి, జి.కుమారస్వామి, బి.మాధన్ మోహన్, ఆర్.యాదగిరి, కె.శ్రీనివాస్, ఎల్.బద్రసింగ్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి రూ.251 కోట్ల ఖర్చు





## శాశ్వత అభివృద్ధి పనుల ద్వారా భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

## వరంగల్ ఇన్చార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 13( నంది పత్రిక )** అశేష భక్తుల కొంగుబంగారం సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్పార్లమెంటు సభ్యులుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా పుష్ప గుచ్ఛాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతర మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేసి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర పునరుద్ధరణ అభివృద్ధి పనుల పర్యవేక్షణను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందించడం జరిగిందని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇన్చార్జ్ మంత్రివర్యులు అమ్మవార్ల పై ఉన్న భక్తి తో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా అమ్మ వాళ్ళ దర్శనం జరగాలని మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ జాతర ప్రాముఖ్యత ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందాలని ఉద్దేశంతో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఇన్చార్జ్ మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మేడారం సమ్మక్క సారమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని, అభివృద్ధి పనులు అత్యంత వేగంగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఒకే సమయంలో గుడి నిర్మాణం, అదేవిధంగా జాతర పనుల నిర్వహణ చేయాల్సి ఉంటుందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని, పనుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, గద్దెల విస్తరణ లో భాగంగా గ్రామస్తులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదని గతంలో అధికారులు దూర దృష్టి లేకపోవడంతో గద్దెల ప్రాంగణంలోనే అన్ని నిర్మాణాలను చేపట్టారని వాటి ద్వారా ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా అధికారులు అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులను పూర్తిచేయాలని అన్నారు.ఈ సందర్భంగామహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గతంలో మేడారం జంపన్న వాగుపై వంతెన నిర్మాణం కేవలం 45 రోజులలో పూర్తి చేయడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతర పనులను నిరంతరం పర్యవేక్షించడం చాలా సంతోషంగా ఉందని మంత్రులు చేసిన సూచనలను అధికారులు తూచా తప్పకుండా పాటిస్తూ జాతర వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలని తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2026 జనవరిలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు. మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలను కోట్లాదిమంది భక్తులు తమ ఇలా వేల్పులుగా పూజిస్తారని దేవతల సందర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని విధాలుగా ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అత్యంత దగ్గరగా అమ్మవార్లను దర్శించుకోవడం కోసం కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను 90 రోజులలో పూర్తిచేయాలని ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని మేడారం అభివృద్ధి పనుల పురోగతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జ్, స్థానిక మంత్రి, జిల్లా అధికారుల నుంచి తెలుసుకుంటున్నారని తెలిపారు. పునరుద్ధరణ పనుల పర్యవేక్షణలో భాగంగానే ఇక్కడ జరుగుతున్న పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం జరిగిందని కొన్ని విషయాలలో అధికారులకు తగు సూచనలు కూడా చేశామని పేర్కొన్నారు. ఈ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర కేవలం రెండు సంవత్సరాలకు ఒకసారి జరిపే జాతర కాకుండా నిరంతరం భక్తులు అమ్మవార్ల సందర్శనార్థం వస్తున్నారని భక్తుల ప్రయోజనాలు అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం మేడారం ప్రాంతాన్ని శాశ్వత అభివృద్ధి చేయాలని దృఢంగా నిర్ణయం తీసుకున్నామని అన్నారు.ఇప్పటికే గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం 101 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో 71 కోట్ల రూపాయల పనుల కోసం టెండర్లు పిలిచామని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా స్థానిక ఆడబిడ్డలు సమ్మక్క సారలమ్మ సహాయంతో వారి సహకారాలతోవిజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు.2024 లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్య కంటే 2026 జనవరిలో జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వారి అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, మహబూబాబాద్ ఎం.పి. బలరాం నాయక్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.పి. శబరిష్, ఐటీడీఏ పి.ఓ. చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు,ఆర్కిటెక్చర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# 'కంటెయినర్'లో రూ. 2.50 కోట్ల విలువైన గంజాయి పట్టివేత




**కొత్తగూడెం న్యూస్, అక్టోబర్ 13( నంది పత్రిక )** లారీ కంటెయినర్ లో అక్రమంగా తరలిస్తున్న గంజాయి బస్తాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు సోమవారం పట్టుకున్నారు. సుజాతనగర్ మండలం వేపలగడ్డ సమీపంలోని ఓ బేకరీ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా, గంజాయి బస్తాలతో వెడుతున్న లారీ కంటెయినర్ పట్టుబడినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మీడియాకు తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం..మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు చెందిన జగదీష్ దయారాం, సంజుకుమార్ అనే వ్యక్తులు భద్రాచలం నుంచి కొత్తగూడెం, ఖమ్మం మీదుగా రాజస్థాన్ లోని జైపూర్ కు లారీ కంటెయినర్ లో భారీ ఎత్తున గంజాయిని రవాణా చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సుజాతనగర్ ఎస్ఐ రమాదేవి తన సిబ్బందితో వాహన తనిఖీ చేస్తుండగా, కె ఏ 38 ఏ 6754 అనె నెంబర్ గల లారీ కంటెయినర్ వచ్చింది. దాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో రూ. 2.50 కోట్ల విలువైన 96 బస్తాల గంజాయి పట్టుబడినట్లు ఎస్పీ రోహిత్ రాజ్ వివరించారు.ఈ ఘటనలో లారీలో గల నిందితులు జగదీష్ దయారాం,సంజుకుమార్ అనే వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఈ రవాణాతో సంబంధం గల మరో ఇద్దరు నిందితులైన మహారాష్ట్రకు చెందిన అమిత్ రోహిదాస్ పాటిల్, ఒడిషాకు చెందిన హరి అనే వ్యక్తులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## ప్రధాన రహదారిపై ఇసుక లారీ బీభత్సం. దున్నపోతు మృతి.



**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 13 ( నంది పత్రిక )** ములుగు జిల్లా వెంకటాపురం టు చర్ల ప్రధాన రహదారిలో ఉప్పేడు గొల్లగూడెం గ్రామం ప్రధాన రహదారిపై సోమవారం రాత్రి ఇసుక లారీ బీభత్సం సృష్టించింది. వంకర టింకర్ గా వేగంగా వస్తున్న ఇసుక లారీనీ చూసి, రోడ్డుపై నడిచి వెళ్లే ప్రజలు ఆహాకారాలు చేస్తూ, రోడ్డు దిగి పరుగులు తీశారు. ప్రధాన రహదారిపై వెళ్తున్న బలిష్టమైన దున్నపోతును, ఇసుక లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామస్తులు, ప్రజలు విషయం తెలుసుకునే లోగా ఇసుక లారీ వేగంగా, దూసుకొని వెళ్లిపోయింది. ఈ సంఘటన సోమవారం రాత్రి ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. లారీ ఢీకొని మృతి చెందిన దున్నపోతు విలువ సుమారు 30 వేల రూపాయలకు పైగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

## కేసముద్రం లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట.



**కేసముద్రం, అక్టోబర్ 13(నంది పత్రిక):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్ మొదటి త్రైమాసిక అవార్డుల ప్రధానోత్సవంలో బాగంగా ఆదివారం వరంగల్ లోని నాని గార్డెన్స్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమములో లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రంకి సేవా ప్రతిభ అవార్డు ధక్కి%శీ%చుకుంది. లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం అధ్యక్షుడు మామిడి అశోక్ కి లయన్స్ క్లబ్ 320ఎఫ్ గవర్నర్ కె.చంద్రశేఖర్ ఆర్య చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు సమాజానికి ఎక్కువ సేవ చేయాలని, గత 3 నెలల కాలంలో 320ఎఫ్ లో ఉన్న క్లబ్ లు అన్ని కలిపి 2 లక్షల మంది ప్రజలకి సహాయం చేసినట్లు తెలిపారు. ఉత్తమ సేవ చేసిన క్లబ్ లకి అవార్డులను అందజేశారు. దీనిలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రంకి సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డును ప్రధానం చేశారు. ఈ సమావేశంలో పిడిజి లయన్ వెంకట్ రెడ్డి, లయన్ సుధాకర్ రెడ్డి, లయన్ హరికిషన్ రెడ్డి, రీజినల్ చైర్మన్ దామెర సరేష్ కుమార్, కేసముద్రం లయన్స్ క్లబ్ ముఖ్యులు యర్నం శ్రీరాములు, ఊకంటి యాకూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీఎం ఆదర్శ్ గ్రామ యోజన, ఆది కర్మయోగి అభియాన్ రెండవ దశలో గ్రామ అభివృద్ధి ప్రణాళికలను వెంటనే పూర్తిచేయాలి

### అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష



**ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్, 13నంది పత్రిక :** ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన లో ఆయా గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలపై గ్రామ అభివృద్ధి ప్రణాళికలను వెంటనే రూపొందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి సోమవారం పీఎం ఆదర్శ్ గ్రామ యోజన, ఆది కర్మయోగి అభియాన్ రెండవ దశ గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించి ప్రతిపాదనల రూపకల్పన పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా రెండవ దశలో ఎంపిక చేసిన 31 గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలకల్పనపై విజన్ యాక్షన్ ప్లాన్ లు పూర్తిచేసి గ్రామ సభలు నిర్వహించి ఆమోదానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఐటిడిఏ పి ఓ రాములు నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నకిలీమద్యం దందాపై సిబిఐతో దర్యాప్తు జరిగేలా చూడాలి




## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ లో వినతి మాజీ ఎమ్మెల్యే గంగులబిజేంద్రరెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 13, నంది పత్రిక** రాష్ట్రంలో జరుగుతున్న నకిలీ మద్యాన్ని అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడని, నకిలీ మద్యం దందాను సిబిఐతో దర్యాప్తు జరిపించేలా చూడాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళలతో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి సోమవారం ఆళ్ళగడ్డ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ లో ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్ కు కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కల్తీ మద్యం బెల్టు షాపుల నిర్వహణ యదేచ్ఛగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పాలన అన్ని విధాలా విఫలమైందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం దందాకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శించారు అన్నమయ్య జిల్లాలో జరిగిన సంఘటననే ఎందుకు ఉదాహరణ అన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని మాజీ ఎమ్మెల్యే గంగుల డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కరెంటు బిల్లురెట్లు పెంచము అని చెప్పి అధికారం లోకి వచ్చాక పెంచారని, 18 ఏండ్లు నిండిన మహిళలకు 1500 ఇస్తామని చెప్పి ఇవ్వలేక పోయారన్నారు. అలాగే మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని, ఆరోగ్య శ్రీ నిలిచిపోయాయని, నిరుద్యోగ సమస్య తాండవిస్తుందని, మొక్కజొన్న రైతులు నష్టపోతున్నా మద్దతుదర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేక రైతులను నట్టేట ముంచారన్నారు.

రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ప్రత్సహిస్తూ, కమిషన్ల కోసం మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని, ఈ విధంగా అన్ని రంగాలలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నేతలు, మహిళలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపిటిసిలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com